CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలల మహాభారతం

మొదటి భాగం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



బాలల మహాభారతము

మొదటి భాగము

ఆంగ్ల మూలం: శ్రీరాఘవేశానంద స్వామి
తెలుగు సేత: శ్రీ జ్ఞానదానంద స్వామి
చిత్రములు: పద్మ వాసన్

శ్రీ రామకృష్ణ మఠము
మైలాపూరు : మద్రాసు 600 004.

Sri Vidyabharathi Book Centre, Sringeri

Published by :
© The President,
Sri Ramakrishna Math,
Mylapore, Madras 600 004.

CC-O. In Public Domain. Digitized by eGangotri

All Rights Reserved
First Edition
I-3M 3C-4-91
ISBN 81-7120-318-3
ISBN 81-7120-319-1

309021

Printed in India at
Sri Ramakrishna Math Printing Press,
Mylapore, Madras 600 004.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విషయ సూచిక

		పుట
	ఉపోద్ఘాతము	... భిళ
1.	ఆది పర్వము	... 1
2.	వ్రాసినవాడు గణేశుడు	... 2
3.	శంతనుడు గంగను వివాహమాడుట	... 4
4.	వశిష్ఠుడు వసువులను శపించుట	... 5
5.	మహాభారత మూలపురుషుడు - భీష్ముడు	... 6
6.	సత్యవతి కుమారులు	... 10
7.	దుర్దశ	... 13
8.	ముగ్గురు సోదరులు	... 13
9.	రాకుమారుల పరిణయము	... 14
10.	గాంధారికి కలిగిన పుత్రులు	... 16
11.	పాండురాజుకు కలిగిన శాపం	... 17
12.	పాండవుల జననం	... 18
13.	పాండవులు హస్తినాపురమునకు వచ్చుట	... 18
14.	దుర్యోధనుడు మాత్సర్య పీడితుడగుట	... 19
15.	ద్రోణుని ప్రవేశము	... 22
16.	ఏకలవ్యుడు	... 25
17.	అర్జునుని సర్వోత్కృష్టత	... 26
18.	ద్రోణుని ప్రతీకారము	... 26
19.	సూర్యపుత్రుడు	... 27
20.	లక్క యిల్లు	... 29
21.	ఘటోత్కచుని జననం	... 31
22.	ఏకచక్ర నగరంలో పాండవులు	... 33
23.	ద్రౌపది - మహాభారత కథానాయకి	... 34
24.	పాండవులు హస్తినాపురం తిరిగి వచ్చుట	... 37
25.	పాండవుల కొత్త రాజ్యము	... 38
26.	అర్జునుడు స్వేచ్ఛానుసారము తపస్సుకు వెళ్లుట	... 39
27.	సుభద్రా పరిణయం	... 40
28.	ఖాండవ దహనము	... 42

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలల మహాభారతం

ఉపోద్ఘాతము

మన ప్రాచీన భారత దేశంలో ఒకప్పుడు సూర్య వంశము, చంద్రవంశము అని రెండు వంశాలుండేవి. చంద్రవంశంలో ప్రఖ్యాతుడైన కురు అనే రాజు ఉండే వాడు. అందువల్ల అతని సంతతి వారంతా కౌరవులు అని పిలువ బడ్డారు. కురు రాజునకు అనేక తరాల తర్వాత అతని వంశంలో ధృతరాష్ట్రుడు, పాండురాజు అనే యిద్దరు సోదరులుండేవాళ్లు. వీరి కుమారులంతా కౌరవులే అయినా ధృతరాష్ట్రుని కొడుకులే కౌరవులని పిలవబడ్డారు. పాండురాజు కొడుకులు పాండవులైనారు. వారసత్వంగా రావాల్సిన రాజ్యాధికార విషయంలో ఏర్పడ్డ తగాదావల్ల అన్నదమ్ములైన కౌరవ పాండవుల మధ్య యుద్ధం దాపురించింది. పరిస్థితులు, క్రమంగా ఈ యుద్ధానికి ఎలా దారి తీసింది అన్నదే భారత రచనకు యితివృత్తం. ఈ రచనలో అనేక నైతిక ధర్మాలు, భక్తి ప్రపత్తులు, పారమార్థిక తత్త్వాలు కనిపిస్తాయి. దీనిలోని అనేక ఉపదేశాలలో విశ్వ విఖ్యాతమైన భగవద్గీత ఒకటి. ఇక కథ ప్రారంభిద్దాం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలల మహాభారతము

ఆది పర్వము
1

నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్
దేవీ సరస్వతీ వ్యాసం తతో జయముదీర యేత్ ||

పూజనీయులైన నరనారయణులకు నమస్కారములు. విద్యాదేవి అయిన సరస్వతికి వందనములు. ప్రాచీన ఋషియైన వ్యాస మహర్షికి నమస్కారములు. మనకు జయమగుగాక!

"లోమహర్షణుని కుమారుడైన ఉగ్రశ్రవుడు సర్వ శాస్త్ర పారంగతుడు. ఒకసారి యీయన నైమిశారణ్యానికి వచ్చాడు. అక్కడ అనేకమంది ఋషులు తపస్సు చేసుకుంటూ వున్నారు. వాళ్లంతా ఉగ్రశ్రవుని అర్ఘ్యపాద్యాదులతో సత్కరించారు. ఆయన స్నానపానాదులన్నీ ముగించిన తర్వాత, ఆయన దగ్గర నుండి వినటానికి ఒక చెట్టుక్రింద ఆయన చుట్టూ ఆశీనులైనారు. ఆ ఋషులలో ఒకరు వినయంతో ఆయన్ని యిలా ప్రశ్నించాడు "స్వామీ! మీరెవరు?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఎక్కడ నుండి వస్తున్నారు? ఎక్కడ తపస్సు చేశారు? దయచేసి మీ విషయం శలవిస్తారా?"

అప్పుడు ఆ మహర్షి ఇలా సమాధానమిచ్చాడు. "జనమేజయ మహారాజు చేయుచున్న సర్పయాగ సమయంలో వైశంపాయనుని చేత చెప్పబడిన, వేద వ్యాస మహాఋషి చేత విరచితమైన మహాభారతంలోని అద్భుతమైన పుణ్యకథలు వినే భాగ్యం నాకు కలిగింది. తర్వాత, నేను అనేక పుణ్యతీర్థాలు సేవించాను. ఆ పర్యటనలలో శ్యమంతకపంచక మనే సరోవరం దగ్గర కూడా ఉన్నాను. దీని సమీపంలోనే కౌరవపాండవుల మధ్య మహాభారత సంగ్రామం జరిగింది. ఇప్పుడు మీ అందరి మధ్యలో కొన్ని రోజులు గడపాలని వచ్చాను."

అటువంటి మహానుభావులు తమ మధ్య వున్నందుకు ఋషులు ఎంతో సంతోషించారు. ఆయన రోజూ ఉన్నతమైన పారమార్థిక ఆశయాలు గలిగిన పురాణ, ఇతిహాసాలనుండి అనేక పుణ్యకథలను చెప్పి తర్వాత మహాభారత కథ చెప్పటం మొదలు పెట్టాడు.

"సృష్టికి ముందు లోకాన్నంతా అంధకారం ఆవరించింది. తర్వాత సర్వసృష్టికి కారణమైన ఒక మహా అండం ఆవిర్భవించింది. ఈ అండంలో నుండి ప్రాణులకు ప్రభువైన ప్రజాపతి, తదితరులు, మనువు, దక్షుడు, అతని ఏడుగురు పుత్రులు, అశ్వ దేవతలు, ఆదిత్యులు, పితృలు ఆవిర్భవించారు.

తర్వాత పంచభూతాలు, సంవత్సరాలు, ఋతువులు, మాసాలు, ఋక్షాలు, పగళ్లు, రాత్రులు ఆవిర్భవించాయి.

ఇప్పుడు మానవ జాతిగా తెలియ బడే సమస్తము ఆవిధంగా ఉద్భవించింది."

2. వ్రాసినవాడు గణేశుడు

ఋషులలో పరాశర పుత్రుడైన వేదవ్యాసుడు ఉత్తమోత్తముడు. ఈ జగద్రహస్యాన్ని అర్థం చేసుకోవటమే కాకుండా, ఆయన తన మనస్సులో మహాభారత మహాకావ్యాన్ని గూడా వూహించాడు. దీనిని మానవ జాతికి ఎలా అందించాలా అని ఆలోచించ సాగాడు. సృష్టికర్తయైన బ్రహ్మను ధ్యానించాడు. బ్రహ్మ ఎదుట సాక్షాత్కరించగా వ్యాసుడు భక్తిపురస్సరంగా నమస్కరించి చేతులు జోడించి ప్రార్థించాడు. "ఓ దేవా! మహాభారతం అనే గొప్ప ఇతిహాసాన్ని నామనస్సులో రూపొందించాను. ఇది, భూత, భవిష్యత్, వర్తమానాలను, జరామరణాలను, ఆది వ్యాధులను, ఉన్నదానిని, లేనిదానిని తెలియ జేస్తుంది. ఇందులో సన్యాసులు పాటించాల్సిన యతి ధర్మాలున్నాయి. ఇది సూర్య, చంద్రుల పరిమాణాన్ని చెబుతుంది. గ్రహాలను, నక్షత్ర రాసులను గురించి వివరిస్తుంది. వేదాల సారాన్ని, తత్వ విచారాలను తెలుపుతుంది. కొండ కోనలను, నదీనదులను పరిత్యాగరాలను, పుణ్య తీర్థాలను, దివ్యధామాలను గురించి చెపుతుంది. విభిన్న భాషలను, జాతులను, యుద్ధకౌశలాన్ని, దివ్యరూపాలను వివరిస్తుంది. ఈ ఇతిహాసాన్ని నేను చెపుతుండగా, సంపూర్ణంగాను, సత్వరంగాను వ్రాయగలవాని నెవనిని నేను ఊహించలేకున్నాను."

అప్పుడు బ్రహ్మదేవుడు సంతసించి వ్యాసునితో "నీ ఇతిహాసరచన అమోఘంగా సాగుతుంది. నీవు గణే



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శుని ధ్యానించి ఆయనను వ్రాయమని ప్రార్థించు" అని చెప్పి అంతర్ధానమైనాడు.

తర్వాత వ్యాసమహర్షి గణేశుని ధ్యానించాడు. విఘ్న రాజు ప్రత్యక్షం కాగానే వ్యాసుడు సగౌరవంగా ఆయనతో "స్వామీ, నేను ఒక బృహత్తర కావ్యాన్ని తలపోశాను. నేను చెబుతుండగా దీనిని రాయటానికి నీవే తగినవాడివని బ్రహ్మదేవుడు సలహా యిచ్చాడు. అందువల్ల ఈ పనికై నిన్ను ప్రార్థిస్తున్నాను" అన్నాడు.

గణపతి బదులు చెప్పాడు "ఒక్క షరతుపై ఒప్పుకుంటున్నాను. నీవు ఆపకుండా చెప్పుకుంటూ పోవాలి. నీవు ఎక్కడైనా ఆపినావా, నేను తక్షణం వెళ్లిపోతాను."

దానికి వ్యాసుడు కూడా తనకు కావుగా, ఒక షరతు మీద అంగీకరించాడు. "నేను చెప్పే ప్రతి (శ్లోక) పాదము నీవు ముందుగా అర్థం చేసుకోకుండా వ్రాయకూడదు."

గణేశుడు 'ఓం' అని ప్రారంభించి, రాయటం సాగించాడు. తాను శీఘ్రంగా వ్రాస్తూ, వ్యాసుణ్ణి కూడా శ్లోకాలు కూర్చటానికి తొందర పెట్టాడు. కాని, ఒక చక్కని శ్లోకం రూపకల్పన చెయ్యటానికి వ్యాసునికి, సహజంగా కొంత వ్యవధి కావాల్సి వచ్చింది. అందువల్ల ఆయన ఉద్దేశ్యపూర్వకంగా క్లిష్టభావంతో కూడిన శ్లోకం చెప్పేవాడు. దాన్ని అర్థం చేసుకోవటానికి గణేశునికి

Sri Vidyabharathi Book Centre, Sringeri

మానసికంగా తర్వాత శ్లోకాలు కూర్చుకునేవాడు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ కావ్యం ముగించిన తర్వాత, మహత్తరమైన ఈ ఇతిహాసాన్ని వ్యాసుడు తన కుమారుడైన శుక మహర్షికి వినిపించాడు. ఈ మహాభారత కథన్ని, నారదుడు దేవతలకు చెప్పగా, శుకుడు దీన్ని గంధర్వులకు, రాక్షసులకు, యక్షులకు చెప్పాడని ప్రతీతి. ఇప్పుడు దీన్ని మీ అందరికీ వినిపిస్తున్నాను."

ఈ మాటలు విని మహర్షులంతా సావధాన చిత్తులయ్యారు. వైశంపాయన, జనమేజయ సంవాదరూపంలో ఉగ్రశ్రవుడు ఈ మహాభారతాన్ని చెప్పసాగాడు.

3. శంతనుడు గంగను వివాహమాడుట

మహాభారత కావ్యము హస్తినాపుర మాహారాజైన శంతనునితో ప్రారంభమవుతుంది. ప్రజలచే ఆదర్శవంతుడైన మహారాజని మన్ననలు పొందాడు శంతనుడు. ప్రజలను తన కన్నబిడ్డలవలె పాలించాడు. వారు ధర్మ మార్గమున నడవడానికి ప్రోత్సాహమిచ్చాడు. ఒకసారి ఈతడు వేటకు బయలుదేరి ఘోరారణ్యములలోనికి వెళ్లాడు. అతడు అలా గంగాతీరములో వెళుతూవుంటే ఒక దివ్యతేజస్సుతో వెలిగే అందాలరాశియైన అమ్మాయి కనబడింది. అంతటి అందగత్తెను ఆతడు యింతవరకు చూచివుండలేదు. వెంటనే ప్రేమలో పడిపోయాడు. ఆమెను వివాహం చేసుకోవాలనే తీర్మానంతో సమీపించి మృదువుగా అన్నాడు, "లలనా! నీవు అప్సరసవా లేక దేవకన్యవా? లేక మానవకన్యవా? ఎవరైనా సరే, నేను నిన్ను వివాహం చేసుకుంటాను."

ఆమె మరెవ్వరో కాదు, గంగాదేవి. ఆమె యిలా అంది, "ఓ రాజా! నేను నీకు భార్యగా వుంటాను. ఆజ్ఞలు పాలిస్తాను. కానీ ఒక షరతు మీద! నన్ను ఎవరని నీవు ప్రశ్నించకూడదు. నేను చేసే ఏ కార్యాన్నీ అది నీకు నచ్చినా, నచ్చకపోయినా — నన్ను ప్రశ్నించకూడదు. నాతో అప్రియవచనములు వలుకకూడదు. ఈ షరతులకు నీవు అంగీకరిస్తే నేను నీతో వుండడానికి సమ్మతిస్తాను. కానీ ఈ షరతులను నీవు అతిక్రమించిన మరుక్షణము నేను నిన్ను విడిచి వెళ్లిపోతాను" అంది.

శంతనుడు ఆమె షరతులకు అంగీకరించాడు. వారు కొంత కాలము సంతోషంగా జీవించారు. వారికి క్రమంగా ఏడుగురు కుమారులు పుట్టారు. వారు సౌందర్యంతో దివ్య తేజస్సులుగా కనిపించారు. కానీ ప్రతిసారి, బిడ్డ పుట్టిన వెంటనే ఆమె ఆ బిడ్డను "ఇది నీ మంచికోసమే" అంటూ గంగలో పడేసేది. ఆమె యిలా చేయడం చూచి చకితుడైపోయినా, శంతనుడు ఆమె వెళ్లిపోతుందనే భయంతో పెదవి విప్పలేదు. కానీ ఎనిమిదవ శిశువు జన్మించినప్పుడు మళ్లీ అలానే ఆమె చేయడానికి పూనుకున్నప్పుడు శంతనుడు ఆగలేక పోయాడు. విషాదంతో, 'ఈ పిల్లవాడినైనా వదిలేయి. నీకు పుట్టిన బిడ్డలనే నీవెందుకు యింత దారుణంగా చంపావు? ఇంతకూ నీవెవరవు?' అని ప్రశ్నించాడు.

అప్పుడు గంగాదేవి 'ఓ రాజా! నీ కోరిక ప్రకారము ఈ బిడ్డను వదలి పెడుతున్నాను. నీవు నాకిచ్చిన వాగ్దానం తప్పావు కాబట్టి నేను వెళ్లి పోతున్నాను. నేను మహర్షులందరు పూజించే జహ్నుకుమార్తె గంగా

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేవి. ఒక దైవకార్యం నెరవేర్చడానికి నేను ఇంతకాలం నీతోపాటు వుండాల్సి వచ్చింది. ఈ ఎనిమిది మంది బిడ్డలు అష్టవసువులు. శాపకారణంగా వారు జన్మస్వీకరించాల్సి వచ్చింది. నేను తక్క మరెవరూ వారికి తల్లి కాజాలరు. మరీ నీకు తక్క వారికి తండ్రి అయ్యే భాగ్యము మరెవరికీ కలుగలేదు. వాళ్ల తండ్రి కావటం వల్ల నీవు అనంతమైన పుణ్యాన్ని ఆర్జించావు' అన్నది.

4. వశిష్ఠుడు వసువులను శపించుట

వసువులను గూర్చి, వారు ఎలా శాపగ్రస్తులయ్యారో తెలుసుకోవాలని శంతనుడు ఉత్సాహపడ్డాడు. అప్పుడు గంగాదేవి ఆ కథను వివరించింది. "వశిష్ఠుడనే తపోగరిష్ఠుని వద్ద నందిని ధేనువు అనే దేవతాసంబంధమైన ఆవు వున్నది. ఒకరోజు అష్టవసువులు తమ భార్యలతో సహా ప్రిథు అనువానిని నాయకునిగా వుంచుకొని వశిష్ఠుని ఆశ్రమానికి వచ్చారు. వారిలో ద్యు అనే వసువు నందినిని చూచి పరవశించిపోయాడు. విశాల నేత్రాలు, పెద్ద పొదుగు, కుచ్చుతోక, అందమైన గిట్టలు మొదలైన సకల మంగళ చిహ్నాలతో శోభించుచు సమృద్ధిగా పాలు ఇచ్చేటటువంటి ఆవును చూచిన వెంటనే అతని భార్య దానిని కావాలని కోరింది. తన భార్యను సంతోషపెట్టటానికి ద్యు తన సోదరుల సహాయంతో నందినిని అపహరించాడు. ఆ సమయంలో వశిష్ఠుడు తన ఆశ్రమంలో లేడు. తిరిగి వచ్చిన వెంటనే నందిని ఆశ్రమంలో లేని విషయం తెలుసుకున్నాడు. తన యోగశక్తితో వసువులు నందినిని అపహరించారని గ్రహించి కోపోద్రిక్తుడై వారిని భూలోకంలో మనుష్య



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లుగా జన్మించాలని శపించాడు. ఈ శాపాన్ని గూర్చి విన్న వసువులు భయకంపితులై తమ్ము క్షమించవ లసిందిగా ఆయనను వేడుకున్నారు. అప్పుడు ఆయన వారిని కరుణించి, "నా శాపము అమోఘమైంది. అనుభవించి తీరాల్సిందే. మీలో ఏడుగురు మాత్రము మానవులుగా జన్మించిన వెంటనే శాపవిముక్తులు అవు తారు. కాని ద్యు మాత్రం తన పాపకృత్యం వల్ల భూలోకంలో చాలా కాలం వుంటాడు. ఈడతు ధర్మాత్ముడుగా, ఆదర్శవంతుడుగా, శాస్త్రపరిజ్ఞానంలో మేటియై అందరిచేత గౌరవింపబడి కీర్తిమంతుడు అవుతాడు." అన్నాడు.

తర్వాత వసువులు నా వద్దకు వచ్చారు. నేను వారికి తల్లిగా కావాలని, పుట్టిన వెంటనే గంగలో పారవేసి, శాపవిముక్తులను చేయాలని నన్ను వరం కోరారు. అందువల్ల నేను అలా చేసాను. కాని వశిష్టుని శాపానుసారం అష్టమవసువు అయిన ద్యు చాలాకాలం భూలోకంలో గడపాలి. అందువల్ల ఈ బిడ్డను నేనే పెంచి పెద్దవాణ్ణి చేసి, నీకు నా కానుకగా యిస్తాను. ఈతడు గంగాదత్తుడు (గాంగేయుడు) అని పిలువబ డుతాడు." ఇలా శంతనునితో చెప్పి గంగాదేవి బిడ్డతో సహా అంతర్ధానమైపోయింది. భగ్నహృదయంతో శంత నుడు రాజధానికి తిరిగి వచ్చాడు.

5. మహాభారత మూలపురుషుడు — భీష్ముడు

శంతనుడు ఒక రోజు గంగాతీరాన తాను బాణంతో కొట్టిన జింకను వెంటాడుతూ పోతుండగా ఆ నది ఒకచోట లోతుతగ్గి వుండడం గమనించాడు. ఈ వింత దృశ్యమునకు కారణం ఏమై వుంటుందా అని ఆలో చిస్తున్నాడు. అప్పుడు పదునారేండ్ల ప్రాయంలోవున్న సుందరమైన బాలుడు తనచేత విల్లు పట్టుకుని బాణాలు వేస్తూ ప్రవాహానికి ఆనకట్ట కట్టటం చూచాడు. ఆ బాలుని అద్భుత కౌశలం అతన్ని ముగ్ధుణ్ణి చేసింది. అంత శక్తివంతమైన నదీప్రవాహాన్ని తాను ఒక్కడే ఆప గలుగుతున్నాడు. ఆ సమయంలో గంగామాత శంత నునికి కనబడి, "ఇదిగో, నీ ఎనిమిదవ కుమారుడు! నేను ఎంతో శ్రద్ధ తీసుకుని యితన్ని పెంచి పెద్ద వాణ్ణి చేశాను. వశిష్ఠమహర్షి వద్ద వేదవేదాంగాలన్నీ అధ్యయనం చేశాడు. ధనుర్విద్యలో ఎవ్వరూ ఈతనికి



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సరిసమానులు కాజాలరు. యుద్ధరంగంలో ఈతన్ని ఎదిరించి ఎవ్వరూ నిలువజాలరు. ఇతడు రాజధర్మములన్నీ చక్కగా తెలిసినవాడు" అంటూ గంగాదేవి గాంగేయుని శంతనునకు అప్పగించి వెళ్లిపోయింది. తన ప్రియపుత్రుణ్ణి తిరిగి పొందినందుకు శంతనుడు ఎంతో ఆనందించాడు. మహదానందంతో రాజధానికి తిరిగి వచ్చి, తన ప్రియపుత్రుడైన గాంగేయుని, లేక దేవవ్రతుని తన వారసునిగా ప్రకటించాడు.

ఇలా నాలుగేండ్లు సంతోషంగా గడిచిపోయింది. ఒకరోజు శంతనుడు యమునా తీరంలో విహరిస్తున్నప్పుడు అక్కడ ఒక అప్సరసలాంటి అందమైన యువతిని చూచాడు. ఒక మహర్షి వరప్రసాదం వల్ల ఆమె శరీరంలో నుండి వెలువడుతున్న ఒక దివ్య పరిమళం ఆ అరణ్య పరిసరాల్నంతా సుగంధమయంగా చేసింది. శంతనుడు ఆమెను "ఓ కోమలాంగీ, నీవు ఎవరు? ఇక్కడ ఏం చేస్తున్నావు?" అని ప్రశ్నించాడు. ఆమె యిలా బదులు చెప్పింది. "నా పేరు సత్యవతి. దాశరాజు (జాలరులరాజు) పుత్రికను. పుణ్యము ఆర్జించటానికి ప్రయాణీకులను నది దాటిస్తుంటాను." శంతనుడు ఆమెను ప్రేమించి వివాహమాడటానికి ఆతురుడైనాడు. ఆమె తండ్రి వద్దకు వెళ్లి ఆమెను తనకిచ్చి వివాహము చేయమని కోరాడు. దానికి ఆయన, "మహారాజా! మీరు నా కుమార్తెను వివాహమాడటం మాకు గర్వకారణము. కానీ మీరు ఆమెను చేపట్టడానికి ముందు నాకొక వాగ్దానం చెయ్యాలి" అన్నాడు.

'నీకేం మాటివ్వాలో చెప్పు' అని శంతనుడడిగితే ఆతడు, "ఈమెకు పుట్టిన బిడ్డకే మీ తర్వాత రాజ్యాన్ని ఏలే అధికారం వుండాలి" అన్నాడు.

శంతనునికి ఆమెపై ఎంత వ్యామోహమున్నా, యిలాంటి వాగ్దానము చేయలేక పోయాడు. తన ప్రాణమయిన దేవవ్రతునికి ఎలా అన్యాయం చేయగ



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లడు? అందువల్ల అతడు భారమైన గుండెతో తిరిగి వచ్చాడు. ఈ విషయమును ఎవరితోనూ చెప్పక ఏకాంతంలో రోజుకు రోజు కృంగిపోసాగాడు.

దేవవ్రతుడు తండ్రి విచారాన్ని గమనించాడు. తండ్రిని సమీపించి, "నాన్నా! ఇటీవల మీరు విచారంగా కనిపిస్తున్నారు. మీ విచారానికి కారణమేమిటి? నేను ఏ విధంగా మీకు సహాయపడగలనో శలవివ్వండి" అని వేడుకున్నాడు.

అప్పుడు శంతనుడు, "నాయనా! నా మనోవేదనకు కారణం చెబుతున్నాను, విను: నీవు నాకు ఒక్కగా నొక్క కుమారుడివి. జీవితం అనిత్యం. నీకు ఎలాంటి అసంభావితం జరిగినా నేను మళ్లీ పుత్రవిహీనుణ్ణి అవుతాను. కానీ నీవు నాకు వందమంది కుమారులతో సమానం. అందువల్ల నేను మళ్లీ వివాహం చేసుకోదలచలేదు. నీవు చిరకాలం జీవించి మన వంశాన్ని వృద్ధి చెయ్యాలని నా ఆకాంక్ష. కాని పెద్దలు ఒక్క పుత్రుడున్నవాడు పుత్రహీనుడంటారు. నీవు నా పుత్రుడివి కావటం వల్ల నాకు స్వర్గం వస్తుందని తెలుసు. కాని నీవు సాటిలేని యోధుడివి. ఏ కారణం వల్లనైనా నీకు యుద్ధంలో వీరమరణమే సంభవిస్తే అప్పుడు వంశాన్ని నిలబెట్టే వారు ఎవరు? ఇదే నా మనోవేదనకు గల కారణం" అన్నాడు.

ధీశాలియైన దేవవ్రతుడు కొంత తడవు ఆలోచించాడు. తర్వాత మహామంత్రి మూలంగా ఆతని మనోవేదనకు అసలు కారణం తెలుసుకున్నాడు. సత్యవతిని చేపట్టాలని శంతనుడు ఎంతగానో ఆశించాడు గాని దేవవ్రతునికి అన్యాయం చెయ్యడానికి అతనికి మనస్సొప్పడం లేదు. మంత్రి సామంతులతో సహా దేవవ్రతుడు సత్యవతి తండ్రి వద్దకు వెళ్లి ఆమెను తన తండ్రికిమ్మని ప్రార్థేయపడ్డాడు. ఆ జాలరి తన షరతును తిరిగి చెప్పాడు. దానికి దేవవ్రతుడు "ఓ!



Sri Vidyabharathi Book Centre, Srikakulam

CC-O. In Public Domain. Digitized by eGangotri

దాశరాజా! నా ప్రతిజ్ఞ విను. నీ కుమార్తె పుత్రునికి రాజ్యాధికారం కలుగునని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అన్నాడు.

ఆ జాలరి మళ్లీ తటపటాయిస్తూ "ఓ మహానుభావా! మీరు చేసిన ప్రతిజ్ఞ ప్రశంసనీయం. ఇలాంటి త్యాగం మీరే చేయగలుగుతారు. కానీ మీకు పుట్టబోయే కొడుకులు మీ మాటను నిలబెడతారని ఎలా నమ్మగలను? ఇలా ప్రశ్నించి నందుకు నన్ను క్షమించాలి. కుమార్తె శ్రేయస్సును మాత్రమే ఆకాంక్షించే తండ్రిగా యిలా అడుగుతున్నాను" అన్నాడు.

అప్పుడు దేవవ్రతుడు, "నా మాట మరల విను! నేను యిప్పుడే రాజుగాగల అధికారాన్ని త్యజించాను. ఇప్పుడు ఈ అందరి సమక్షంలో ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోతాను. వివాహం చేసుకోను. నేను అపుత్రుణ్ణి అయినా నాకు స్వర్గం లభిస్తుంది" అన్నాడు గంభీరంగా!

దేవవ్రతుని మాటలు విన్న ఆ జాలరి పరమానందంతో "సంతోషపూర్వకంగా నా కుమార్తెను మహారాజు కిస్తాను" అన్నాడు.

ఇంతలో అప్సరసలు, దేవగంధర్వులు 'భీష్ముడు, భీష్ముడు' అంటూ పుష్పవృష్టి కురిపించారు దేవవ్రతుని మీద. భీష్ముడు అంటే భీకరమైన ప్రతిజ్ఞ స్వీకరించిన వాడని అర్థము. అప్పటి నుండి దేవవ్రతుడు భీష్ముడుగా ప్రఖ్యాతి పొందాడు.

యువరాజైన దేవవ్రతుని ప్రతిజ్ఞలకు దాశరాజు సంతోషంతో తబ్బిబ్బైనాడు. తన కుమార్తెను శంతన మహారాజు కివ్వటానికి అంగీకరించాడు. తర్వాత దేవవ్రతుడు సత్యవతితో, "అమ్మా! ఈ రథము నారోహించండి. మిమ్ము తండ్రి వద్దకు తీసుకుపోతాను."



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అన్నాడు. తన తండ్రి వద్ద శెలవు తీసుకుని దేవవ్రతునితో పాటు హస్తినాపురానికి బయలుదేరింది సత్యవతి.

సత్యవ్రతుడు తిన్నగా తండ్రి వద్దకు వెళ్లి జరిగినదంతా చెప్పాడు. భీష్ముని పితృప్రేమను సభాసదులందరు వేనోళ్ల ఏకకంఠంతో ప్రసంశించారు. "నీవు నిజంగా భీష్ముడివే, నీకు జోహారులు" అన్నారు. శంతనుడు కూడ దేవవ్రతుని త్యాగానికి ముగ్ధుడైపోయాడు. హృదయం కరిగిపోయింది. తన ప్రియపుత్రునికి కృతజ్ఞత ఎలా తెలియజెయ్యాలో తెలియలేదు. కనుల వెంట ఆనందభాష్పాలు కురిసినై. భీష్ముని ప్రేమతో కౌగలించుకున్నాడు. "నాయనా, నీ వల్ల పరితృప్తుడనైన నేను నీకు స్వచ్ఛంద మరణం కలిగేటట్లు వరమిస్తున్నాను. నీవు కోరుకున్నప్పుడే నీకు మృత్యువు కలుగుతుంది," అంటూ వరమిచ్చాడు.

6. సత్యవతి కుమారులు

క్రమంగా సత్యవతి చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడనే యిద్దరు కుమారులను కన్నది. చిత్రాంగదుడు అత్యంత పరాక్రమశాలి, ధీమంతుడు. విచిత్రవీర్యుడు విలువిద్యలో మేటి. శంతనుడు మరణించిన తర్వాత భీష్ముడు తన వాగ్దానము ప్రకారము చిత్రాంగదుని రాజుగా చేశాడు.

అప్పుడు గంధర్వులలో మాత్సర్య పీడితుడైన చిత్రాం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గదుడనే పేరుగల రాజు శంతన కుమారుడైన చిత్రాంగదునితో యుద్ధానికి పూనుకున్నాడు. గంగాతీరంలో వారికి మూడేండ్లు యుద్ధం సాగింది. చివరకు శంతన కుమారుడైన చిత్రాంగదుడు యుద్ధంలో మరణించాడు. భీష్ముడు దహన సంస్కారాలు చేశాడు. అప్పుడు విచిత్రవీర్యుడు యింకా పిన్నవాడు. అందువల్ల భీష్ముడు సత్యవతి కోరిక మేరకు రాజ్యపాలనలో ఆతని తరపున కర్తవ్యపాలన వహించాడు.

విచిత్రవీర్యునకు వయసురాగానే భీష్ముడు ఆతనికి రాజ్యపట్టాభిషేకం చేశాడు. భీష్ముడు, సత్యవతి అతనికి వివాహం జరుపటానికి నిశ్చయించుకున్నారు. ఆ సమయానికి కాశిరాజు తన ముగ్గురు కుమార్తెలకు స్వయంవరం చాటించాడు. భీష్ముడు వెంటనే తన రథంలో కాశికి పయనమయ్యాడు. అప్పటికే చాలామంది రాజులు ఆ స్వయంవరానికి విచ్చేసియున్నారు. ఆ ముగ్గురు కన్యలను చూచిన భీష్ముడు వారు విచిత్రవీర్యునికి తగిన భార్యలవుతారని నిశ్చయించుకున్నాడు. ఆశీనులైన

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రాజుల పేర్లు చదువుతుండగా భీష్ముడు విచిత్రవీర్యుని తరపున ఈ కన్యలను కోరినాడు. స్వయంవర మండపము ప్రవేశించి భీష్ముడు అచ్చట గుమిగూడిన రాజులందరు చూస్తుండగానే బలాత్కారముగా ఆ ముగ్గురు కన్యలను తన రథంమీదికి ఎక్కించుకుని, అచ్చటి రాజులందరితో పిడుగులాంటి కంఠస్వరంతో యిలా అన్నాడు, "స్వయంవర విధానాలు చాలా వున్నాయి, అని పెద్దలు చెపుతారు. అందులో ఒక విధము కన్యను బలాత్కారముగా రాజులందరి సమక్షమున తీసుకుపోవుట. ఈ ముగ్గురు కన్యలను మీ సమక్షముననే బలాత్కారముగా తీసుకొని పోవుచున్నాను. మీలో ఎవ్వరైనా సరే నాతో పోరాడవచ్చని సవాలు చేస్తున్నాను మీ శక్తిసామర్థ్యాలన్నింటితో నన్ను ఓడించవచ్చు"

ఇలా అంటూ భీష్ముడు రథమును ముందుకు తోలాడు. హఠాత్తుగా యిలా జరిగిపోతుందని ఊహించని ఆ రాజులందరు క్షణకాలం స్తభించిపోయి తర్వాత వెంటనే కోపోద్రిక్తులై వెదవులు కరచుచు ఆయుధములు ధరించి, రథాలనారోహించి భీష్మునితో యుద్ధానికి తలబడ్డారు. భీష్మునికి రాజులకు మధ్య ఘోర యుద్ధం జరిగింది. అసంఖ్యాకులైన రాజులు ఒకవైపు భీష్ముడొక్కడు మరొకవైపు. వేలకొలది నిశిత శరములను వారు భీష్మునిపై ప్రయోగించారు. కానీ భీష్ముడు వాటినన్నింటిని మార్గమధ్యముననే ఖండించి వేశాడు. ఈ భీకర సంగ్రామమును చూచిన వారు దేవాసుర యుద్ధమేమోనని భ్రమపడ్డారు. యుద్ధంలో పాల్గొనని రాజులు ఆ దృశ్యాన్ని చూడటానికే భయపడ్డారు. భీష్ముని ధైర్యసాహసములకు ఆయన నెదురించిన రాజులందరు ఆశ్చర్యపడి అభినందించసాగారు. ఇలా ఆ రాజులందరినీ అవలీలగా ఓడించి భీష్ముడు ముగ్గురు కన్యలతో హస్తినాపుర మార్గం పట్టాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంతలో శల్యుడనే రాజు వికటాట్టహాసం చేస్తూ భీష్ముని అడ్డగించి నిలువమన్నాడు. సాహసవంతుడైన శల్యుని చూచి రాజులంతా ఆశ్చర్యచకితులైనారు. ప్రచండ కోపంతో భీష్ముడు, 'సారథీ! రథమును శల్యునిపై నడుపు. గరుడుడు సర్పమును చీల్చినట్లు నేనితన్ని చీలుస్తాను.' అంటూ శల్యుని గుఱ్ఱాలను, రథసారథిని క్షణంలో చంపి, జాలితో శల్యుని ప్రాణాలతో వదిలాడు. ఇతర రాజులంతా అక్కడి నుండి వెళ్లిపోయారు.

జయశీలుడై భీష్ముడు ముగ్గురు కన్యలతో హస్తినాపురం చేరుకున్నాడు. విచిత్రవీర్యునితో వారి వివాహమునకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. కానీ ఆ ముగ్గురు కన్యలలో పెద్దదైన అంబ భీష్ముని ముందుకు వచ్చి యిలా అన్నది. "నేను స్వయంవరానికి ముందే శైబ్యరాజైన శల్యుని భర్తగా వరించాను. ఆయన కూడ నన్ను అంగీకరించాడు. మా తండ్రి కూడ దీనికి సమ్మతించాడు. నేను స్వయంవరంలో శల్యుణ్ణే వరించి వుండేదాన్ని. మీరు విజ్ఞానవంతులు, ధర్మవేత్తలు. అందువల్ల ఏది ధర్మసమ్మతమో దానిని చేయండి."

భీష్ముడు ఆమె మాటలను గౌరవించి ఆమెను వెళ్లిపోవడానికి అనుమతించాడు. తక్కిన యిరువురు సోదరీమణులైన అంబిక, అంబాలికలను విచిత్రవీర్యునికిచ్చి వివాహం జరిపించాడు. కొన్ని సం||లు వారి వివాహజీవితం సుఖసంతోషాలతో గడిచిపోయింది. కానీ, యువప్రాయమునునే ఈడ్పు వ్యాధి సోకడంతో చికిత్సలు ఎన్నో చేయించినా లాభంలేకపోయింది. రాజకుటుంబాన్నంతా అంధకారంలో ముంచి విచిత్రవీర్యుడు కన్నుమూశాడు.

7.దుర్దశ

ఇప్పుడు, బ్రహ్మచర్యవ్రతము పూనిన భీష్ముడు తప్ప వంశాన్ని నిలుపడానికి వేరెవ్వరూ లేకపోయారు. అందువల్ల సత్యవతి భీష్ముని బ్రహ్మచర్యవ్రతం చాలించి వివాహమాడి సంతతిని బడయమని కోరింది.

అందుకు భీష్ముడు, 'అమ్మా! నా ప్రతిజ్ఞ మరిచిపోయినట్లున్నావు. నా ప్రతిజ్ఞ నెన్నడూ నేను ఉల్లంఘించను. సముద్రములు యింకిపోవచ్చు. సూర్యచంద్రాదులు తమ ప్రకాశాన్ని కోల్పోవచ్చు, గాలి తన స్పర్శను వీడవచ్చు, భూమి తలక్రిందులై ప్రళయమే సంభవించవచ్చు, కాని, నేను త్రిలోకాధిపత్యాన్నైనా త్యజిస్తాను గాని, సత్యాన్ని వదలి నా ప్రతిజ్ఞాభంగం చేయలేను' అన్నాడు.

తర్వాత సత్యవతి వ్యాసమహర్షిని పిలిపించి సలహా అడగమని భీష్మునితో చెప్పింది. దానికి భీష్ముడు అంగీకరించాడు. సత్యవతి వ్యాసమహర్షిని మనస్సులో స్మరించింది. వెంటనే వ్యాసుడు ఆమెకు ప్రత్యక్షమైనాడు. ఆమె అతనితో తన దుర్దశను వివరించి తనను ఆదుకోమని ప్రార్థించింది. వ్యాసుని వరప్రదానంతో ముగ్గురు బిడ్డలు పుట్టారు. అంబికకు ధృతరాష్ట్రుడు, అంబాలికకు పాండురాజు, తక్కువ కులానికి చెందిన అంబిక దాసికి విదురుడు పుట్టారు. తర్వాత వ్యాసమహర్షి సత్యవతి వద్ద సెలవు తీసుకుని ఆశ్రమానికి వెళ్లిపోయాడు.

8. ముగ్గురు సోదరులు

రాజవంశానికి చెందిన ఇద్దరు రాకుమారులు, తక్కువ జాతికి చెందిన మరొకడు శంతనుని కులజులు అయ్యారు. ఈ ముగ్గురు సోదరులను భీష్ముడు తన కన్నబిడ్డలలా పోషించాడు. విలువిద్యలో పాండురాజు అందరిలోను మేటి అయ్యాడు. ధృతరాష్ట్రుడు మంచి బలశాలి అయినాడు. విదురుడు ధర్మములోను, నీతి శాస్త్రములోను ప్రవీణుడైనాడు. ధృతరాష్ట్రుడు పుట్టుకతోనే అంధుడు కాబట్టి పాండురాజు రాజసిం

CC-O. In Public Domain. Digitized by eGangotri

హాసనాన్ని ఆరోహించాడు.

ముగ్గురు కుమారులు పెద్దవారైన తర్వాత, ఒక రోజు భీష్ముడు వారితో, 'మన వంశం వృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో మిమ్ము పెంచి పెద్దచేశాను. మన కుటుంబ గౌరవానికి తగిన ముగ్గురు అందమైన కన్యలు వివాహానికి సిద్ధంగా వున్నారని విన్నాను. వారు యాదవ, సుబల, మద్ర రాజుల పుత్రికలు. ఈ విషయంలో మీ అభిప్రాయమేమి?' అని ప్రశ్నించాడు. అప్పుడు విదురుడు, 'మీరు మాకు తండ్రి మాత్రమే కాకుండ, తల్లిగా కూడా వుంటున్నారు. మా గురువు, మా సర్వస్వమూ కూడా మీరే. మీరు ఏది చెప్పినా దానిని శిరసావహిస్తాము' అన్నాడు.

9. రాకుమారుల పరిణయము

సుబలుని పుత్రికయైన గాంధారి వందమంది బిడ్డలకు తల్లి అవుతుందని శివుని వల్ల వరం పొందినట్లుగా పురోహితుల ద్వారా భీష్ముడు విన్నాడు. వెంటనే అతడు ధృతరాష్ట్రునికి గాంధారిని యివ్వవలసిందిగా దూతల ద్వారా ఆమె తండ్రికి కబురు చేశాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధృతరాష్ట్రుడు అంధుడైనా, వివాహం జరిగిపోయింది. గాంధారి సోదరుడైన శకుని తన చేతులమీదగా ఎంతో వైభవంగా ఈ వివాహం జరిపించాడు. ఈ శకుని మహా భారత కథలో ముఖ్యపాత్ర వహించవలసియున్నాడు.

వసుదేవుని కుమారుడైన శూరుడు యాదవ ముఖ్యుడు. ఈతనికి పృథ అనే అత్యంత రూపసియైన కుమార్తె కలదు. ఇతడు తన పుత్రికను బిడ్డలు లేని తన బావమరిదియైన కుంతిభోజునకు యిచ్చినాడు. అప్పటి నుండి పృథ 'కుంతి' గా వ్యవహరింపబడినది.

ఒకసారి ఆమె దుర్వాస మహాముని కి అత్యంత భక్తిశ్రద్ధలతో సేవలు చేసింది. ఆమె యొనర్చిన పరిచర్యలకు సంతుష్టుడైన ఆ మహర్షి ఆమెకు ఒక మంత్రం ద్వారా వరం యిచ్చాడు. ఆ మంత్రంతో ఆమె ఏ దేవతను ఉపాసించినా, ఆ దేవత అంశము వల్ల దివ్యశక్తిగల బిడ్డ ఆమెకు జన్మించునని వరం యిచ్చాడు.

ఒకసారి తన కుతూహలం కొద్దీ పృథ ఆ మంత్రంతో సూర్యదేవుని ఆహ్వానించింది. తక్షణం తన దివ్య తేజస్సుతో వెలిగిపోతూ సూర్యదేవుడు ప్రత్యక్షమైనాడు. కుంతికి ఏమి చేయడానికి తోచలేదు. భయంతో వణికిపోతూ 'స్వామీ! క్షమించండి. మంత్రాన్ని పరీక్షించాలనే చాపల్యంతో యిలా చేశాను. నా కెలాంటి వరమూ అక్కరలేదు' అన్నది. కానీ అందులకు సూర్యదేవుడు సమ్మతించక దుర్వాసుని మంత్రమును నిష్ఫలం చేయలేనని చెప్పి సహజ కవచకుండలములతో కూడిన చక్కని పుత్రుని ఆమెకు ప్రసాదించి వెళ్లిపోయాడు. లోకనిందకు భయపడి పృథ ఆ పుత్రుని ఒక పెట్టెలో పెట్టి గంగానదిలో వదిలి వేసింది. ఆ పెట్టె అతిరథుడనే రథసారథికి దొరికింది. అతడు మహదానందంతో ఆ బిడ్డను తన కన్నబిడ్డగా పెంచి అతనికి వసుసేనుడని పేరు పెట్టాడు.

వసుసేనుడు పెరిగి పెద్దవాడయ్యాడు. మంచి బలాఢ్యుడవడంతో పాటు శస్త్రాస్త్ర సంధానంలో సాటి లేని యోధుడయ్యాడు. అతడు ప్రతిరోజూ ఉదయం ప్రారంభించి చాలాసేపు సూర్యకిరణాలకు వీపు చుర్రు మనే వరకు పూజించేవాడు. అతనిది ఉదారహృదయము. ఎవరు ఏది యాచించినా తన వద్ద ఉన్నది లేదనక దానం చేసేవాడు. వసుసేనుడు బ్రాహ్మణులకు దానము యివ్వనిది పృథివిలో లేదు. ఒకరోజు యింద్రుడు బ్రాహ్మణరూపంతో వచ్చి అతని కవచకుండలములను యాచించాడు. కొంచమైనా వెనుకాడక వెంటనే వసుసేనుడు కత్తితో తన సహజకుండలాలను కోసి యిచ్చేశాడు. తన సహజ కవచములను కోసి యిచ్చినందువల్లనే ఇతడు కర్ణుడుగా పేరుగాంచాడు.

కుంతి బోజుడు తన కుమార్తెయైన పృథకు స్వయంవరం చాటించాడు. అచ్చటికి ఆశీనులైన రాజులలో చక్కని శరీరసౌష్ఠవము గల పాండురాజును గాంచి ఆతనినే, తన భర్తగా వరించి వరమాలను ఆతని కంఠంలో వేసింది. పాండురాజు భార్యయైన కుంతితో సహా తన అంతఃపురమునకు తిరిగి వచ్చాడు.

కొంతకాలమైన తర్వాత భీష్ముడు పాండురాజుకు మరొక వివాహం చేయ తలపెట్టి గొప్ప సైన్యముతో మద్ర దేశానికి పయనమైనాడు. ఆ దేశపు రాజు భీష్మునికి ఘనస్వాగతమిచ్చి అతని రాకకు కారణమడిగాడు. అప్పుడు భీష్ముడు తన రాకకు కారణం తెలియజేస్తూ, "నీ చెల్లెలైన మాదురిని పాండురాజునకు ఇవ్వమని అడుగడానికి వచ్చాను" అన్నాడు. అందుకు మద్రరాజు "నీతో బంధుత్వము మాకు గర్వకారణమే. కానీ మా కులాచార ప్రకారం మాకు మీరు కన్యాశుల్కముగా ఎంతో ధనం యివ్వాల్సి వుంటుంది" అన్నాడు. అప్పుడు భీష్ముడు శల్యుని ముందు ధనసువర్ణ రాశులు, వజ్ర వైఢూర్యాలు, అమూల్య వస్తువులు ఉంచాడు. ఈ విధంగా మాద్రి పాండురాజుల వివాహం వైభవోపేతంగా జరిగిపోయింది.

ఒకనెల రోజులు తన యిరువురు భార్యలతో ఆనం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దంగా గడిపిన తర్వాత పాండురాజు దిగ్విజయానికై గొప్ప సైన్యంతో బయలుదేరాడు. ఎంతో మంది రాజులను యుద్ధంలో జయించి వారివద్ద కానుకలు, వెండి బంగారు కానుకలు గోవులను, గుర్రములను, ఏనుగులను స్వీకరించి రాజధానికి తిరిగి వచ్చి భీష్ముడు మున్నగు పెద్దలకు పాదాభివందనం చేశాడు.

భీష్ముడు తర్వాత యవ్వన రూప లావణ్యములు గల దేవకుని కుమార్తెతో విదురునకు వివాహం గావించాడు.

10. గాంధారికి కలిగిన పుత్రులు

పరమేశ్వరుని వరప్రసాదం వల్ల గాంధారికి వంద మంది పుత్రులు, ఒక పుత్రిక కలిగారు. ధృతరాష్ట్రునికి ఒక వైశ్యస్త్రీ మూలంగా యుయుత్సు అనే కుమారుడు కూడా కలిగాడు. ధృతరాష్ట్రుని కుమార్తెయైన దుశ్శలను సింధు దేశపు రాజైన జయద్రథునికిచ్చి వివాహం చేశారు.

దుర్యోధనుడు పుట్టినవార్త భీష్మునకు, మహాత్ముడైన విదురునకు తెలుపబడింది. అతడు విని గ్రద్దలు, రాబందులు, నక్కలు, కాకులు కూడా అరవసాగాయి. సుడిగాలులు వీచినయి. పలుచోట్ల అగ్నిప్రమాదములు సంభవించినయి. ఈ దుశ్శకునాలన్నీ కౌరవవంశాన్నే తుదముట్టింపడాన్ని సూచిస్తున్నాయని విదురుడు గ్రహించాడు. భవిష్యత్తులో కలిగే అనర్థాన్ని తప్పించడానికి ఆ బిడ్డను వెంటనే తుదముట్టించమని సలహా యిచ్చాడు విదురుడు. 'కుటుంబ శ్రేయస్సు కోసం దానిలో ఒకనిని, గ్రామ శ్రేయస్సుకై ఒక కుటుంబాన్ని, దేశ శ్రేయస్సుకై ఒక గ్రామాన్ని, ఆత్మార్థమై సర్వాన్ని త్యజించాలని పెద్దలు చెపుతారు.

శ్లో॥ త్యజేదేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులంత్యజేత్ ।
గ్రామం జనపద స్యార్థే ఆత్మార్థే పృథివీం త్యజేత్ ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాశనమునకే కారణభూతుడు కానున్న ఈ శిశువును వదలివేయమని నా సలహా' అన్నాడు. కానీ తన జ్యేష్ఠ కుమారుడైన దుర్యోధనుని వదలటానికి ధృతరాష్ట్రుడు యిష్టపడలేదు. దుర్యోధనునిపై నున్న మమకారంతో ఆతడు విదురుని హితోపదేశాన్ని పెడచెవిన పెట్టాడు.

11. పాండురాజుకు కలిగిన శాపం

ఒకరోజు పాండురాజు అడవిలో విహరిస్తూ ఒక జింకల జంట వినోదంగా క్రీడిస్తూండడం చూచాడు. అతడు ఐదు బాణములతో మగజింకను కొట్టాడు. అయ్యో! ఏమిటీ విధి చేస్తున్న అట్టహాసం! పాండురాజు కొట్టింది జింకకాదు అతడు కర్దమ మహాముని పుత్రుడైన గొప్ప ఋషివరేణ్యుడు. ఆతడు తన భార్యతో కలిసి జింకల రూపంలో క్రీడిస్తున్నాడు. పాండురాజు కొట్టిన శరాలవల్ల ప్రాణాలు వదలబోతున్న ఆ ఋషిపుంగవుడు పాండురాజుకు మరణం దాపురించిందని శపిస్తూ మరణించాడు. ఆ ప్రకారమే పాండురాజు అనతికాలానికే మరణించాడు. అప్పటికే పాండురాజుకు ఐదుగురు పుత్రులు కలిగారు. కుంతికి ముగ్గురు, మాద్రికి యిరువురు కలిగారు. కుంతికి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కలిగిన జ్యేష్ఠపుత్రుడు కర్ణుడు, అతిరథుని దగ్గర పెరు గుతున్న విషయం ఈవరకే పేర్కొన్నాం. కుంతికి కలిగిన ఈ నలుగురు పుత్రులు దుర్వాసమహాముని యిచ్చిన మంత్రప్రభావం వల్ల కలిగిన వారే.

12. పాండవుల జననం

పాండురాజుకు కలిగిన పుత్రులందరు పాండవులని పిలువబడ్డారు. కుంతి తనకు దుర్వాసుడొసగిన మంత్ర మునుపాసించి, ధర్మదేవత అనుగ్రహమున తన జ్యేష్ఠ పుత్రుడు యుధిష్ఠిరుని పొందింది. అతడు ధర్మపు త్రుడని కూడా వ్యవహరింపబడ్డాడు. ధర్మనిష్ఠవల్ల ధర్మరాజు యుద్ధంలో స్థిరుడు కాబట్టి యుధిష్ఠి రుడు అయినాడు. వాయుదేవుని ఉపాసనతో భీముడు పుట్టాడు. భీముడంటే ధృడకాయుడు, అత్యంత బల శాలి అని అర్థం. వృకోదరుడని కూడా ఆతనికి యింకో పేరు. అంటే ఎంత ఆహారమైన తిని జీర్ణించుకోగలడని అర్థం. ఒకసారి భీముడు పసిబిడ్డగా వున్నప్పుడు తన తల్లి ఒడిలోనుండి హఠాత్తుగా పెద్ద బండరాయి మీద పడడం జరిగింది. దానికి ఆ బండరాయి ముక్కలు ముక్కలుగా విరిగి పోయిందేగానీ ఆ బిడ్డకు ఎలాంటి గాయమూ ఏర్పడలేదు. భీముడు, దుర్యోధనుడు - వీరిరువురు ఒకేరోజు జన్మించారు.

తర్వాత కుంతి యింద్రుని ఉపాసించి అర్జునుని కన్నది. ఈతడు విలువిద్యలో అత్యంత ప్రావీణ్య తను సంపాదించి ప్రపంచంలోనే తనకు సాటియైన యోధుడు లేడనిపించుకున్నాడు.

తర్వాత మాద్రి అశ్విని కుమారులను వుపాసిం చింది. వారివల్ల నకుల సహదేవులు కలిగారు. ఈ ఐదుగురు పంచపాండవులు గాను, గాంధారికి జన్మించిన వందమంది పుత్రులు కౌరవులుగాను మహాభారతంలో వ్యవహరింపబడ్డారు.

13. పాండవులు హస్తినాపురమునకు వచ్చుట

ఋషి శాపానుసారం పాండురాజు మరణించడంతో మాద్రికూడా భర్తతో సహగమనం చేసింది. అప్పుడు ఐదుగురు పిల్లలను పోషించవలసిన భారం పూర్తిగా కుంతీదేవి మీద పడింది. ఆ తర్వాత విపరీత విషయాలు సంభవించినయి. ఋషులందరు తమలో తాము సంప్ర దించుకొని పుత్రులతో సహా కుంతిని హస్తినాపురానికి తీసుకు వెళ్లారు. అంత మంది ఋషులు తమ నగరా నికి రావడం చూచి ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. ఈ వార్త ధృతరాష్ట్ర, భీష్ముల చెవి సోకింది. తక్ష ణమే వారు సత్యవతి, విదురుడు మున్నగు వారితో పాటు సింహద్వారం చేరి ఋషుల నందరిని సాదరంగా ఆహ్వానించి అతిథి సత్కారాలు గావించారు. అప్పుడు వారిలోని ఒక వృద్ధ ఋషిపుంగవుడు వారినందరిని ఉద్దేశించి యిలా అన్నాడు, "పాండురాజు మహానుభా వుడు. మాతోపాటు ఆయన శతశృంగ పర్వతములలో కఠిన నియమాలు పాటిస్తూ నివసించాడు. మా అంద రికీ ఆయన ఎంతో ప్రీతిపాత్రుడు. అక్కడ వుంటున్న ప్పుడు ఆతనికి ఐదుగురు పుత్రులు కలిగారు. వారిలో ముప్పురు కుంతికి, యిరువురు మాద్రికి జన్మించారు. వారికి అన్ని సంస్కారములు పాండురాజు జరిపిం చాడు. వారందరూ వేదపారంగతులయ్యారు. ధార్మిక జీవనం గడిపి నేటికి పదిహేడురోజుల క్రితం పాండు రాజు దివంగతుడైనాడు. మాద్రి కూడ భర్తతోపాటు సహగమనం చేసింది. మేము కుంతిని, పాండు పుత్రు లను తీసుకువచ్చాము. వారిని ఆదరపూర్వకంగా స్వీక రించండి." ఋషులు యీ సందేశమిచ్చి అరణ్యానికి వెళ్లిపోయినారు.

నగరమంతా దుఃఖంలో మునిగింది. భీష్ముడు, విదు రుడు, ధృతరాష్ట్రుడు దుఃఖపూరితులైనారు. వారు పాండురాజుతో సంతోషంగా గడిపిన రోజులు గుర్తుకు వచ్చాయి. తమ్ముడు పాండురాజుకు రాజోచితమైన సంతాపాన్ని నెరపి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు జరప డానికి ధృతరాష్ట్రుడు విదురుని ఆజ్ఞాపించాడు. వ్యాస

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

మహర్షి అప్పటికి వేంచేసి కర్మకాండనంతా పర్యవేక్షించాడు.

తర్వాత కొన్ని రోజులకు వ్యాసుడు సత్యవతితో "అమ్మా! సంతోషదినాలు గడచిపోయి, దుర్దినాలు రానున్నవి. ఇక రాను రాను పాపం పెరిగిపోతుంది. అందువల్ల నీవీ చోటు విడిచి తపస్సునకై వనానికి పోవడం మంచిది.

సత్యవతి భీష్ముని అనుమతితో తపస్సునకై తన కోడండ్రతో సహా అడవులకు వెళ్లిపోయింది. అక్కడ తీవ్ర తపశ్చర్యల నాచరించి తర్వాత తమ దేహములను చాలించి స్వర్గధామాన్ని చేరుకున్నారు.

14. దుర్యోధనుడు మాత్సర్య పీడితుడగుట

కుంతీ పుత్రులైన పాండవులు కౌరవులతో పాటు దిన



దిన ప్రవర్ధమానులవసాగారు. క్రీడలలోను, మరి యితర విషయములందురు పాండవులదే పై చేయిగా వుండెను.భీముడు వారినందరిని సునాయాసంగా ఓడించేవాడు. వాళ్లను కొళ్లగొట్టి లాగుతూ, జుట్టుపట్టి ఈడుస్తూ, నీళ్లలో ఆడుతున్నప్పుడు పదిమందిని నీళ్లలో అదిమివట్టి ఊక్కిరిబిక్కిరయ్యే వరకు వదిలేవాడు కాదు. వండ్లు కోయటానికి వాళ్లు చెట్లెక్కితే ఆ చెట్టు వూపి పండ్లతో సహా వాళ్లుకూడా క్రింద పడేలా చేశేవాడు. ఇవన్నీ బాల్యచేష్టల వల్ల చేసిన పనులే కాని వారిపై ఎలాంటి ద్వేష భావముతో చేయలేదు. కానీ దుర్యోధనుడు మాత్రము భీమునిపైన, అతని సోదరులపైన మాత్సర్యాన్ని పెంపొందించుకోసాగాడు.

'భీముని లాంటి బలిష్ఠులు మనలో ఎవరూ లేరు. వాడు నిద్రపోతుంటే గంగానదిలో పడేసి చంపే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

స్తాను' అని ఆలోచించాడు. దుర్యోధనుడు ఇలాంటి కుతంత్రంతో గంగాతీరంలో ఆడుకోవడానికి ఒక భవన మును నిర్మించి, రకరకాలైన రుచికర భక్ష్యాలు చేయించి పాండవులను విందుభోజనానికి ఆహ్వానించాడు.

ఆ భవన సౌందర్యం పాండవులను అలరించింది. వాళ్లు ఆ రుచికర పదార్థములు తింటున్నప్పుడు దుర్యోధనుడు రహస్యంగా భీముని ఆహారంలో ఘోరమైన విషం కలిపి స్నేహం నటిస్తూ దానిని భీమునిచే తినిపించాడు. తర్వాత వారందరు నీళ్లలో ఆనందంగా క్రీడించసాగారు.

కొంతసేపు ఆడి బాగా అలసిపోయిన భీముడు ఒక చెట్టునీడన పడుకున్నాడు. ఈ స్థితి గమనించి దుర్యోధనుడు చెట్టు తీగలతో ఆతని కాళ్లుచేతులు బంధించి గంగా నదిలో పారేశాడు. స్పృహ కోల్పోయిన స్థితిలో భీముడు నాగలోకానికి కొట్టుకుపోయినాడు. అక్కడ వేలకొలది విషసర్పాలు అతన్ని కాటువేసినయి. అయితే ఈ విష సర్పపు కాటులన్నీ దుర్యోధనుడిచ్చిన ఘోరవిషానికి విరుగుడుగా పనిచేసినయి. భీముడు మేల్కాంచి పాములపై నడవసాగాడు. కొన్ని పాములు భయంతో పారిపోయి తమ రాజైన వాసుకి వద్దకు వెళ్లి, 'ఓ సర్పరాజా! బహుశా విషం త్రాగిన ఒక మానవుడు యిక్కడున్నాడు. ఆతడు మా మీద పడ్డప్పుడు స్పృహలేని వాడుగా కనిపించాడు. కాని మేము ఆతన్ని కాటు వేయ ప్రారంభించగానే ఆతడు మేల్కాంచి మమ్ము చంపటం ప్రారంభించాడు. ఆతనెవరో మీరు విచారిం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చాలి' అన్నాయి. వెంటనే వాసుకి వచ్చి భీమసేనుని చూచాడు. ఆ సర్పాలలో ఆర్యకుడనేవాడు కుంతీదేవి తండ్రికి పితామహుడు. ఆతడు భీముని చూడగానే ఆనందంతో కౌగలించుకున్నాడు. ఇది చూచి వాసుకి స్నేహపూరిత హృదయంతో భీముని తీసుకుపోయి అమృతంతో నిండిన 'రసకుండం' యిచ్చాడు. ఒక్క గుటకలో భీముడు ఆ అమృతాన్నంతా త్రాగాడు. ఈ విధంగా ఎమిమిది కళశాల అమృతం త్రాగి భీముడు ఎని మిదివేల ఏనుగుల బలం సంపాదించుకున్నాడు. తర్వాత సర్పాలు ఒక శయ్య తయారు చేసినయి. భీముడు దానిమీద హాయిగా నిద్రించాడు.

కౌరవ పాండవులు తమ ఆటపాటలు చాలించి హస్తి నాపురం తిరిగి పోయినారు. పాండవులలో భీముడు లేకపోవడం చూచి దుర్యోధనుడు ఎంతగానో ఆనందిం చాడు. 'అమ్మా, భీముడు తిరిగి వచ్చాడా?' అని యుధిష్ఠిరుడు తల్లి నడిగితే, ఆమె ఆశ్చర్యపోతూ 'రాలే'దని చెప్పింది. యుధిష్ఠిరుని ముఖం చూచి కుంతి భయపడింది. దుర్యోధనుడు తప్పకుండా ఏదో కుతంత్రం పన్ని వుంటాడని వూహించిన కుంతీ తిన్నగా విదురుని దగ్గరికి వెళ్లింది. విదురుడు ఆమెను ఓదా రుస్తూ, 'సోదరీ! బాధపడవద్దు. నీ కుమారులు దీర్ఘాయువులవుతారని ఋషులందరూ చెప్పారు కదా! భీముడు తప్పక తిరిగి వస్తాడు' అన్నాడు. కుంతి కుమారులతోపాటు ఆదుర్దాతో వేచివున్నది.

భీముడు ఆ విధంగా ఎనిమిది రోజులు నిద్రపో యాడు. అతడు మేల్కాంచిన వెంటనే అమృతం



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సేవించినందువల్ల తాను అత్యంత బలవంతుడయి పోయినట్లు గ్రహించాడు. నాగులు వీడ్కోలు చెప్పగా భీముడు అచ్చటి నుండి బయలుదేరి రాజాంతఃపురం చేరాడు. జరిగిన వృత్తాంతమంతా తన సోదరులకు వివరించాడు. అప్పుడు యుధిష్ఠిరుడు భీమునితో ఆ వృత్తాంత మంతా రహస్యంగా నీలోనే వుంచుకోమని చెబుతూ, 'నీవు ఏ విధంగా తప్పించుకున్నావో ఎవ్వరికీ తెలియ నీయవద్దు. మనం యిప్పటి నుండి జాగరూకులై వుండాలి' అన్నాడు.

కొన్నాళ్లయిన తర్వాత మళ్లీ దుర్యోధనుడు భీముని ఆహారంలో ఘోరవిషం కలిపాడు. కానీ దుర్యోధనుని సోదరులలో ఒకడైన యుయుత్సు ఈ విషయం కనిపెట్టాడు. అతడు పాండవులకు మిత్రుడు. అతడు ఈ విషయం భీమునికి తెలియజేసి ఆతని ప్రాణాలు కాపాడాడు.

దుర్యోధనుడు, అతని మామయైన శకుని భీముని చంపడానికి ఎన్నో పన్నాగాలు పన్నారు. కానీ వారి పప్పులేమీ వుడకలేదు. విదురుని సలహా ప్రకారము ఈ విషయంలో పాండవులు మౌనం వహించారు.

15. ద్రోణుని ప్రవేశము

గౌతముని పుత్రుడైన కృపాచార్యుడు, కౌరవ పాండవులకు విలువిద్య మున్నగు యుద్ధ విద్యలు నేర్పడానికి నియమింపబడ్డాడు. వాళ్లు ఈ విద్యల్లో కొంత ప్రావీణ్యత సంపాదించిన తర్వాత యుద్ధకళలలో మరింత కోవిదులను చేయ గురువు కోసం భీష్ముడు అన్వేషించసాగాడు. అప్పుడు ద్రోణాచార్యుడు ఈ పనిలో నియుక్తుడు అగుటకు వచ్చాడు.

ద్రోణాచార్యుడు భరద్వాజ మహర్షి పుత్రుడు. పాంచాల రాజైన ప్రిశతుడు భరద్వాజుని స్నేహితుడు. ప్రిశతుని కుమారుడు దృపదుడు. అతడు ద్రోణునితో పాటు ఆడుటకు భరద్వాజుని ఆశ్రమానికి రోజూ వచ్చే వాడు. వారిరువురూ కలిసి చదువుకునేవారు. ప్రిశతుడు మరణించిన తర్వాత దృపదుడు పాంచాల దేశానికి రాజయ్యాడు. ఆ సమయానికి ద్రోణుని తండ్రి మరణించాడు. కాని ద్రోణుడు తన సమయాన్నంతా చదువులోను తపస్సులోనూ గడిపాడు. కృపాచార్యుని సోదరియైన కృపితో ఆతని వివాహం జరిగింది. ఆ దంపతులకు అశ్వత్థామ అనే పుత్రుడు కలిగాడు.

మహా తేజస్వియైన పరశురాముడు తన సంపదనంతా బ్రాహ్మణులకు దానం చేస్తున్నట్లు విని ద్రోణుడు దివ్యాస్త్రములు సంపాదించాలనే ఉద్దేశ్యంతో అక్కడికి వెళ్లాడు. అప్పుడు పరశురాముడు, 'నేను నా బంగారము, మిగిలిన సంపత్తినంతా యిప్పటికి దానంగా యిచ్చేశాను. ఇక మిగిలింది నా ఈ శరీరము, మరియు దివ్యాస్త్రములే. నీవు వీటిలో ఏది కోరినా దానిని యివ్వడానికి 'సిద్ధమే' ' అన్నాడు. ద్రోణుడు వినమ్రతతో దివ్యాస్త్రాల నన్నింటిని స్వీకరించి యింటి ముఖం పట్టాడు.

ఒకసారి అశ్వత్థామ తోడిపిల్లలు పాలు త్రాగడం చూచాడు. వెంటనే తనకు కూడ పాలు కావాలని మారాము చేశాడు. ద్రోణుడు నిరుపేద కావడంతో తన పుత్రునికి పాలు కూడా యివ్వలేక పోయాడు. ఎన్నిచోట్ల యాచించినా ఒక ఆవు దొరకలేదు. అశ్వత్థామ స్నేహితులు గంజిని నీళ్లతో కలిపి పాలని చెప్పి యిచ్చారు. అశ్వత్థామ పాలు త్రాగాననుకున్నాడు. తుదకు ద్రోణుడు తన బాల్య స్నేహితుడైన దృపదుని కలుసుకోవాలని తీర్మానించుకున్నాడు. అప్పటికి దృపదుడు పాంచాలరాజైనాడు.

దృపదుని ఆస్థానానికి వెళ్లి అతన్ని 'మిత్రమా' అని సంబోధించాడు ద్రోణుడు. కాని రాజ్య, ధన, మద గర్వంతో ఉట్టిపడుతున్న దృపదుడు ఆతన్ని నిరాదరణ చేస్తూ, 'ఓ బ్రాహ్మణుడా! మా లాంటి మహారాజులు నీలాంటి దురదృష్ట జాతకులతో ఎన్నడు స్నేహం

Sri Vidyabharathi Book Centre, Shringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పెంచుకోరు. బీదల శ్రీమంతుల మధ్య, విద్వాంసుల మూర్ఖుల మధ్య, వీరుల పిరికిపందల మధ్య ఎన్నడూ స్నేహితం పొసగదు' అన్నాడు. ద్రోణుడు ప్రళయకాల రుద్రుడులాగా మండిపడ్డాడు. ఈతనికి తగిన గుణపాఠం త్వరలో నేర్పాలనే దృఢ సంకల్పంతో పగపట్టిన త్రాచువలె అక్కడినుండి బయలుదేరి తిన్నగా హస్తినాపురానికి బయలుదేరాడు. తన బావమరది అయిన కృపుని యింటిలో కాలక్షేపం చేయసాగాడు.

ఒకసారి కౌరవ పాండవులు ఆడుకుంటున్న బంతి హఠాత్తుగా అక్కడున్న బావిలో పడింది. వారు దానిని బయటికి తీయలేక తికమక పడుతున్నారు. అప్పుడు అచ్చటికి వచ్చిన ద్రోణుడు మందహాసంతో వారితో, 'మీరందరు క్షత్రియకుమారులని చెప్పకుంటున్నారు. ఈ బంతిని బయటికి తీయలేకున్నా రేమిటి? మీ అస్త్రవిద్యకు సిగ్గుచేటు. నాకు విందు భోజనం పెట్టినట్లయితే ఒక్క క్షణంలో మీకా బంతి మాత్రమే కాకుండా ఇదిగో, నా ఉంగరాన్ని కూడా గడ్డిపరకలతో మళ్లీ బయటికి తీస్తాను' అంటూ తాను ధరించిన వేసుకున్న ఉంగరమును తీసి బావిలో పడేశాడు. తర్వాత కొన్ని రెల్లు తీగెలు తీసుకుని మొదటి తీగెను బంతికి గ్రుచ్చుకునేటట్లు వేసి తర్వాత క్రమంగా ఆ రెల్లు తీగెలను ఒకటితో ఒకటిగా అతికించి, తాడులా చేసి బంతిని బయటికి లాగి తీశాడు. తర్వాత ఒక విల్లు తీసుకుని, బాణం సంధించి బావిలో వదలగా ఆ శరం క్షణంలో వుంగరాన్ని తీసుకుని బయటికి వచ్చింది.

భీష్ముడు ఈ విషయం విన్నాడు. ఇటువంటి ప్రజ్ఞావంతుడైన ఆచార్యుడే యువరాజులకు గురువుగా మనగలడని నిశ్చయించుకున్నాడు. ద్రోణుని సాదరంగా ఆహ్వానించి ఆయనతో, "ఈ రాకుమారులందరిని మీకు అప్పగిస్తున్నాను. విలువిద్యతో సహా సకల విద్యల్లో వీరిని ప్రవీణులను చేయండి. ఈ కురుకులుల సంపద మీది.



Sri Vidyaranya Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈనాటి నుండి కురుపుత్రులు మీవారు" అన్నాడు భీష్ముడు.

ద్రోణుడు అందుకు సమ్మతించాడు. "నేను మీకు గురువుగా వుండగలను. గురుదక్షిణగా నేను కోరిన దానిని ఇస్తామని మీరు నాకు యిప్పుడే వాగ్దానం చేయాలి" అన్నాడు రాకుమారులతో. రాకుమారులం దరు మౌనం వహించారు. కాని అర్జునుడు మాత్రం ఏ షరుతు లేకుండా వాగ్దానం చేశాడు. సంతోషంతో ద్రోణుడు అతన్ని కౌగలించుకొని, తనకు తెలిసిన సర్వ విద్యలను దివ్యాస్త్ర ప్రయోగాలను నేర్పెదనని వాగ్దానం చేశాడు. అర్జునుని అందరికంటె మిన్నయైన యోధు నిగా తీర్చిదిద్దాడు. కురుపుత్రులకు, తన కుమారుడైన అశ్వత్థామకు విద్యనేర్పుతూ వారిని నీరు తెమ్మని పంపించేవాడు. తన కుమారుడైన అశ్వత్థామకు మాత్రం ఒక పెద్ద మూతి గల పాత్రనిచ్చి పంపేవాడు. ఎందు కంటే అశ్వత్థామ అందరి కంటె ముందుగా పాత్రను నీటితో నింపుకుని ద్రోణుని వద్దకు రాగానే యితరు లక్కడికి చేరేలోపల యుద్ధవిద్యలలోని ఉన్నత రహ స్యాలను ఆ విరామంలో అతనికి నేర్పేవాడు. అర్జు నుడు ఈ విషయం కనిపెట్టి వరుణాస్త్ర సహాయంతో తన పాత్రను అతిత్వరగా నీటితో నింపి అశ్వత్థామతో పాటే వచ్చేవాడు. తత్ఫలితంగా అశ్వత్థామతో సమా నమైన విద్య లభించింది.

ఒకరోజు ద్రోణుడు అర్జునునకు చీకటిలో భోజనం పెట్టవద్దని వంటవానితో చెప్పాడు. కాని ఒకసారి అర్జునుడు రాత్రిపూట భోజనం చేస్తున్నప్పుడు పెను గాలి వీచి దీపం ఆరిపోయింది. అందువల్ల అర్జునుడు చీకటిలోనే భోజనం చేయాల్సి వచ్చింది. వెంటనే ఒక ఆలోచన అతని మనస్సులో మెదిలింది. "చీక టిలో గూడా విలువిద్య ఎందుకు అభ్యసించకూడదు?" తర్వాత చీకటిలో అర్జునుడు విలువిద్య అభ్యసించటం చూచి ద్రోణుడు పరమానందభరితుడై "విలువిద్యలో నీకు సాటిరాగల విలుకాడు వుండడని చెప్తున్నాను" అన్నాడు అతన్ని కౌగలించుకుంటూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

16. ఏకలవ్యుడు

ఒకరోజు పాండవులు, కౌరవులు అందరూ వేటకు బయలుదేరారు. వారితోపాటు ఒక కుక్క, సేవకుడు వున్నారు. ఆ కుక్క దారితప్పి అడవిమధ్యకు పోయింది. అప్పుడు ఏకలవ్యుడనే నిషాద రాజకుమారుడు అటువైపు వెళ్తున్నాడు. అతడు చిరుతపులి చర్మం ధరించాడు. అతన్ని చూచి కుక్క మొరిగింది. ఏకలవ్యుడు వెంటనే ఏడు బాణాలు దాని నోట్లోనికి ప్రయోగించాడు. కుక్క నోరు మూయలేపోయింది. అది పరుగెత్తుకుంటూ పాండవులున్నచోటికి పోయింది.

నోటినిండా బాణాలున్న ఆ కుక్కను చూచి అందరూ ఆశ్చర్యపడ్డారు. ఇలాంటి విలుకాడు ఎవరా అని వెదుకసాగారు. అతన్ని కలువగానే "నీ వెవరవు?" అని అడిగారు. అప్పుడా విలుకాడు "నేను ద్రోణాచార్యుని శిష్యుడైన ఏకలవ్యుడను" అన్నాడు. అర్జునుడు ఆశ్చర్యపడ్డాడు. అతడు వెంటనే ద్రోణుని వద్దకు వెళ్లి "నన్ను మీరు ఈ ప్రపంచంలోనే అత్యంత గొప్ప విలుకానినిగా చేస్తానని మాట యిచ్చారు కాని నా కంటే గొప్ప విలుకాడైన మీ శిష్యుడు మరొకడున్నాడు" అన్నాడు. అర్జునుని మాటలు ద్రోణునికి అర్థం కాలేదు. అప్పుడు అర్జునుడు ద్రోణుని ఏకలవ్యుడు విలువిద్య అభ్యసించు చోటికి తీసుకువెళ్లాడు. ఏకలవ్యుడు ద్రోణునికి సాష్టాంగ వందనం చేశాడు. ద్రోణుడు అతనిని గుర్తుపట్టలేదు. కొన్ని సంవత్సరాలకు పూర్వం ఏకలవ్యుడు ద్రోణుని ఆశ్రయించి తనకు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విలువిద్య నేర్పమని ప్రార్థించాడు. కాని ద్రోణుడు క్షత్రియులకు మాత్రమే విద్య నేర్పటం వల్ల ఏకలవ్యుని ప్రార్థనను నిరాకరించాడు. కాని ఏకలవ్యుడు ద్రోణాచార్యుని విగ్రహం పెట్టుకుని ఆ విగ్రహం నుండి స్ఫూర్తిని పొంది విలువిద్యలో ఆరితేరాడు. ఇదంతా ద్రోణునకు వివరించాడు ఏకలవ్యుడు. ద్రోణుడు తర్వాత గొప్ప సంకోచంతో యిలా అన్నాడు. "నీవు నా శిష్యుడవు కదా! అందువల్ల నాకు గురుదక్షిణ యివ్వాలి సుమా!" ఏకలవ్యుడు ఆనందంతో సమ్మతించాడు. "నీ కుడిచేతి బొటన వ్రేలు గురుదక్షిణగా యిమ్ము" అని అడిగాడు ద్రోణుడు. ఏ మాత్రము తొట్రుపాటు లేక ఏకలవ్యుడు కత్తితో తన కుడి బొటనవ్రేలిని కోసి సమర్పించాడు. అర్జునునిలో నున్న మాత్సర్యం తొలగిపోయింది. విలువిద్యలో అర్జునునికి సాటిలేరనే ద్రోణుని వచనాలు నిజమైపోయినాయి.

17. అర్జునుని సర్వోత్కృష్టత

రాకుమారుల విద్యాభ్యాసం ముగిసిన తర్వాత వారందరికి ఒక పరీక్ష పెట్టాడు ద్రోణుడు. ఒక మరపక్షిని ఒక పెద్ద వృక్షముపై నుంచి రాకుమారులను పిలిచి "అదిగో, చెట్టుమీదున్న ఆ పక్షిని గురిచూచి మీ బాణాలు ఎక్కు పెట్టండి. నేను కొట్టమన్నప్పుడు ఆ పక్షి తలను మీ బాణాలతో ఛేదించాలి" అన్నాడు.

మొదట యుధిష్ఠిరుని పిలిచి, "ముందు నీవు బాణం వదులు" అన్నాడు. అతడు బాణం ఎక్కు పెట్టిన వెంటనే 'నీకు పక్షి కనిపిస్తున్నదా' అని అడిగాడు. 'అవునండీ'. "మళ్లీ చూడు నీకు కనిపించేదంతా చెప్పు" అన్నాడు.

యుధిష్ఠిరుడు "నేను పక్షిని, చెట్టును, మిమ్ము, సోదరులను చూస్తున్నాను" అన్నాడు. 'ప్రక్కన నిలబడు. నీవంతు అయిపోయింది' అన్నాడు ద్రోణుడు. ఇలాగే తతిమ్మా వాళ్లందర్ని ప్రశ్నించాడు. అర్జునుడు తప్ప యుధిష్ఠిరుని లాగానే అందరూ సమాధానమిచ్చారు. అర్జునుడు తన వంతు వచ్చినప్పుడు నాకు పక్షితల తప్ప వేరేమీ కనపడటం లేదు అన్నాడు. ద్రోణుడు ఆనందభరితుడై 'ఆ పక్షి ఎలా వుందో వివరించు' అన్నాడు. 'నాకు పక్షి తల మాత్రమే కనిపిస్తున్నది' అన్నాడు అర్జునుడు. "అయితే బాణం వదులు" అన్నాడు ద్రోణుడు. మరుక్షణమే పక్షి తల తెగి క్రింద పడింది. ఆనందంతో అర్జునుని కౌగలించుకున్నాడు ద్రోణుడు. అర్జునుని ద్వారా ద్రుపదుని గర్వమణచి అవమానించాలని ద్రోణుడు అప్పుడు మానసికంగా సంకల్పించుకున్నాడు.

ఒకరోజు ద్రోణుడు గంగానదిలో స్నానం చేస్తున్నాడు. భీకరమైన ఒక మొసలి హఠాత్తుగా అతని తొడను పట్టుకుంది. ఆ మొసలి పట్టు నుండి విడిపించుకోగల సామర్థ్యం తనకున్నా, శిష్యులందరిని ఎలుగెత్తి పిలుస్తూ "అందరూ త్వరగా రండి. ఈ మొసలిని చంపి, నా ప్రాణాలు కాపాడండి" అన్నాడు. అందరూ అలాగే స్తంభించి పోయి చూస్తున్నారు. కాని ఈ మాటలు విన్న తక్షణమే అర్జునుడు తీక్షణమైన ఐదు బాణాలను ప్రయోగించి ఆ మొసలిని చంపాడు. ద్రోణుడు అర్జునుని తన శిష్యులందరిలో శ్రేష్ఠతమునిగా చూడటంలో ఆశ్చర్యంలేదు. అతనికి దివ్యాస్త్రాలన్నింటిలో శిరోభూషణమైన బ్రహ్మాస్త్రాన్ని ప్రసాదిస్తూ దాన్ని ఎటువంటి విరోధిమీదా ప్రయోగించవద్దని నొక్కి చెప్పాడు. "అస్త్ర విద్యల్లో నిన్ను మించిన వారు వుండరు. నీవు అజేయుడవు, కీర్తిమంతుడవు" అని కూడా చెప్పాడు.

18. ద్రోణుని ప్రతీకారము

ద్రుపదుడు తన బాల్య స్నేహితుడైన ద్రోణుని ఎలా అవమానించిందీ మీకు తెలుసు. ఇప్పుడు అర్జునుని ద్వారా ఆ ద్రుపదునికి మంచి గుణపాఠం నేర్పాలని తీర్మానించాడు ద్రోణుడు. అతడు అర్జునుని పిలిచి పాంచాలదేశం పోయి ద్రుపదుని పట్టి, బంధించి తీసు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కొని రమ్మన్నాడు. తక్షణమే అర్జునుడు రథారూఢుడై బయలుదేరి యుద్ధంలో ద్రుపదుని ఓడించి, అతని మంత్రితో సహా ద్రుపదుని బంధించి తన గురువు వద్దకు తీసుకు వచ్చాడు.

అప్పుడు ద్రోణుడు "ద్రుపదా! ఒకరాజు మాత్రమే మరొక రాజుకు మిత్రుడు కాగలడని ఆనాడు నీవు నిండుసభలో అన్నావు. నేను యిప్పుడు నీ రాజ్యాన్ని జయించి, రాజయ్యాను. కాని నీవిప్పుడు రాజువు కాదు. అందువల్ల నాతో సరితూగటానికి నా రాజ్యంలో సగ భాగం నీకిస్తున్నాను" అన్నాడు. ద్రుపదుడు అవమానంతో క్రుంగిపోయి నిరుత్తరుడయినాడు. తరువాత ద్రుపదుని బంధవిముక్తుని చేసి రాజ్యాన్ని గూడా తిరిగి యిచ్చివేస్తూ పంపించాడు ద్రోణుడు. కాని, ద్రుపదుడు మాత్రము క్రోధంతోను, విషాదంతోను మరింత క్రుంగిపోయినాడు.

19. సూర్యపుత్రుడు

ద్రోణాచార్యుల వద్ద రాకుమారుల విద్యాభ్యాసం పూర్తయింది. వారు తాము నేర్చుకున్న విద్యలను ప్రదర్శించడానికి ఒకరోజు ఎన్నుకోబడింది. ఆ రోజు రాజకుటుంబము వారు, ఆ నగర ప్రజలందరూ ఆ ప్రదర్శనాన్ని తిలకించడానికి సమావిష్టులైనారు. భేరీలు, ఢంకాలు మ్రోగించబడ్డాయి. ప్రతి రాకుమారుడు తన యుద్ధ నైపుణ్యతను అందరి ముందూ అద్భుతంగా ప్రదర్శించాడు. భీమ దుర్యోధనులు గదాయుద్ధములో చూపిన ప్రావీణ్యత అందరినీ ఆకర్షించింది. తుదకది నిజమైన యుద్ధంగా మారిపోయింది. వెంటనే అశ్వత్థామ తలపడి వారిని ఆపాడు. చివరగా అర్జునుడు వచ్చాడు. విలువిద్యలో ఆరితేరిన అర్జునుడు సభాసదులకు ఎన్నో వింతలు చేసి చూపించాడు. ఆగ్నేయాస్త్రముతో మంటలు పుట్టించి, వరుణాస్త్రముతో



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వర్షం కురిపించి, వానిని ఆర్పివేశాడు. ఇలాంటివెన్నో అమానుష ప్రదర్శనలు చేసి తనవంటి వాడు మరొకడు లేడని అనిపించుకున్నాడు. ప్రతివారి మన్ననలూ పొందాడు. కాని దుర్యోధనుడు మాత్రం ఈర్ష్యతో కృంగిపోయాడు.

వారి ప్రదర్శన ముగిసే తరుణంలో ఒక ఆజానుబాహుడు, దృఢకాయుడైన యువకుడు హఠాత్తుగా ప్రదర్శనశాలలో ప్రవేశించి అర్జునుని సవాలు చేశాడు. అతడు కుంతి మొదటి కుమారుడైన కర్ణుడు. సింహం పిల్ల లాగా ముందుకు దూకి గర్జిస్తూ, 'అర్జునా! నీవు ప్రదర్శించిన విలువిద్యా కౌశలము కంటె మరింత కౌశలమును నేను ప్రదర్శించి చూపిస్తాను' అంటూ అందరూ చూస్తుండగానే అర్జునుడు గావించిన ప్రదర్శనలన్నింటిని అనాయాసంగా చేసి చూపాడు. దుర్యోధనుడు మహా దానందంతో వెంటనే కర్ణుని దగ్గరకు పరుగెత్తుకుని వచ్చి ఆతన్ని కౌగిలించుకుని, 'ఓ రాజకుమారా! నీకు స్వాగతము. నీవు ఎవరివైనా సరే, నేను, నా కురురాజ్యము నీ ఆజ్ఞకు వేచివుంటాము' అన్నాడు. అందుకు కర్ణుడు, 'నాకు కావాల్సినవి రెండు! ఒకటి నీతోటి స్నేహము, రెండవది అర్జునునితోటి యుద్ధము' అన్నాడు. అర్జునుడు, కర్ణుడు ఒకరినొకరు కవ్వించుకుంటూ కయ్యానికి నిలబడ్డారు.

కర్ణార్జునుల తల్లియైన కుంతి ఈ దృశ్యమును చూచి మూర్ఛపోయింది. మొదటి చూపుతోనే కర్ణుని తన పుత్రునిగా గుర్తించింది. తన యిద్దరు బిడ్డలు యిలా పోట్లాడటానికి వుపక్రమించడం చూచి ఆమె హృదయం గొప్ప వ్యధ చెందింది. అప్పుడు కృపాచార్యుడు లేచి కర్ణునితో, 'రాకుమారుడైన అర్జునుడు ఒక అజ్ఞాత యోధునితో పోరాడటం కుదరదు. నీ రాజవంశాన్ని నిరూపించు. నీ తల్లిదండ్రులెవరు?' అని అడిగాడు. ఈ మాటలు విని కర్ణుడు తలదించుకున్నాడు. అప్పుడు దుర్యోధనుడు వెంటనే లేచి, 'అర్జునుడు ఒక రాజుతోనే యుద్ధం చేస్తానంటే మంచిదే. ఇదిగో యిప్పుడే నేను ఈతన్ని అంగదేశానికి రాజుగా చేస్తున్నాను' అంటూ అప్పుడే రాజకిరీటము, యితర ఆభరణములు తెప్పించి అంగదేశానికి రాజుగా అభిషిక్తుణ్ణి చేశాడు. అంతలో సూర్యుడు అస్తమించాడు. దుర్యోధనుడు కర్ణుని తన శిబిరానికి తీసుకుపోయాడు.

కర్ణుడు తన పదునారేండ్ల ప్రాయంలో విలువిద్య నేర్చుకోడానికి ద్రోణుని దగ్గరకి వెళ్లాడు. ఆతడు సూత పుత్రుడని తెలుసుకొని, తన శిష్యుని చేసుకోవటానికి



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నిరాకరించాడు ద్రోణుడు. తర్వాత పరశురాముని ఆశ్రయించి తాను బ్రాహ్మణుడనని అబద్ధమాడాడు. అతని శ్రద్ధనుచూచి పరశురాముడు మెచ్చుకొని తనకు తెలిసిన సకల శస్త్రాస్త్రములను అతనికి బోధించాడు. బ్రహ్మాస్త్రాన్ని కూడ అనుగ్రహించాడు.

ఒకరోజు పరశురాముడు కర్ణుని ఒడిలో తన తల వుంచి నిద్రిస్తున్నాడు. అప్పుడొక కందిరీగ కర్ణుని తొడను తొలవసాగింది. రక్తము ధారగా ప్రవహించి భరింపరాని నొప్పి కలిగింది. కాని తన గురువుకు నిద్రాభంగం కలుగుతుందని కర్ణుడు కదలలేదు. వేడిరక్తపు స్పర్శ తగలగానే దిగ్గున లేచాడు పరశురాముడు. ఇంతటి బాధను భరించగల వాడు నిశ్చయంగా బ్రాహ్మణుడుగా వుండజాలడని ఆతడు గ్రహించాడు. అప్పుడు కర్ణునకు తాను సూతపుత్రుడిననే సత్యాన్ని అంగికరించక తప్పలేదు. పరశురాముడు కోపంతో కండ్లెఱ్ఱజేసి, 'నాతో అబద్ధమాడి విలువిద్య నేర్చుకున్నావు. నీకు బ్రహ్మాస్త్రము ఎప్పుడు కావాల్సి వస్తుందో అప్పుడు నీకు జ్ఞాపకశక్తి పోతుంది. నీ కప్పుడది జ్ఞాపకానికి రాదు' అని శపించాడు. ముందు జరుగబోవు కర్ణార్జునుల యుద్ధంలో పరశురాముని శాపం ఎలా నెరవేరిందో తెలుసుకుంటాం. ఏమైనను కర్ణుడు దుర్యోధనునికి అత్యంత గాఢ మిత్రుడై తుదిరోజు వరకు విశ్వాసపాత్రుడై వున్నాడు.

20. లక్క యిల్లు

రోజులు గడిచాయి. అంధుడైన ధృతరాష్ట్రుడు తన రాజ్యాధికారాన్ని యుధిష్ఠిరునికి అప్పజెప్పాలని ప్రజలందరు అభిప్రాయ బడ్డారు. మనిషిలో వుండవలసిన మంచి గుణములన్నీ - సహన శీలత, దక్షత, సత్యసంధత, నిస్వార్థత లాంటి శీలసంపదలన్నీ పుష్కలంగా వున్నాయి యుధిష్ఠిరునికి. అందుకే భీష్ముని సలహా మేరకు ధృతరాష్ట్రుడు హస్తినాపురానికి యువరాజుగా చాటింపుచేశాడు. అప్పటికే ఈర్ష్యతో మండిపోతున్న దుర్యోధనుడు పాండవులను హతమార్చడానికి తీవ్రప్రయత్నములు చేయసాగాడు. దుష్టచతుష్టయ మయిన శకుని,



Sri Vidyaranya Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దుశ్శాసనుడు, దుర్యోధనుడు, కర్ణుడు మంత్రాలోచన చేసి కుంతితో సహా పాండవులను కాల్చి చంపడానికి ఒక పన్నాగం పన్నారు.

తన ప్రణాళిక ప్రకారం దుర్యోధనుడు ధృతరాష్ట్రుని సమీపించి, 'నాన్నా! యుధిష్ఠిరుడు యువరాజైతే యిక మా గతేమిటి? మేము భోజనానికి కూడా పాండవులను బిచ్చమెత్తుకోవాల్సిందే' అన్నాడు. అందుకు ధృతరాష్ట్రుడు, 'మరి యింకేం చేయను? వారు గుణవంతులు కాబట్టి, ప్రజలందరూ వారిని ప్రేమిస్తున్నారు. మనము వారికి కీడు ఏమైనా చేస్తే ప్రజలు మనమీద తిరగబడతారు' అన్నాడు.

'నాకొక ప్రణాళిక వుంది. మనవైపు చాలా మంది మహాయోధులున్నారు. పాండవులను వారణావర్తము నకు పంపించండి. వారు యిచ్చట లేనప్పుడు మనవైపు బలం కూడదీసుకోవచ్చు. ప్రజలు కూడ క్రమంగా పాండవులను మరచిపోతారు' అన్నాడు దుర్యోధనుడు.

పుత్రవ్యామోహ పీడితుడైన ధృతరాష్ట్రుడు యిందుకు సమ్మతించాడు. ఆతడు పాండవులను పిలిచి, 'నాయనలారా! వారణావర్తంలో శివుని గౌరవార్థం ఒక గొప్ప ఉత్సవం జరుగనున్నది. మీరు గనుక ఆ ఉత్సవానికి వెళ్ళితే అచ్చటి ప్రజలు సంతోషిస్తారు. అందువల్ల మీరం దరు వెళ్లి కొన్నాళ్లుండి రండి' అన్నాడు. ఆతని ఆజ్ఞను శిరసావహిస్తూ ధర్మజుడు తన తల్లి సోదరులతో సహా వారణావర్తానికి బయలుదేరాడు. అచ్చట పాండవులు నివసించడానికి లక్కతో పెద్ద భవనాన్ని నిర్మింపవలసిందిగా పురోచనుడను వానిని నియమించాడు దుర్యోధనుడు. వారు అందు నిద్రిస్తున్నప్పుడు రాత్రిపూట పాండవులను ఆ భవనంలో సజీవదహనం చేయాలనేది వారి కుతంత్రము. కాని ధర్మజుడు విదురుని వద్ద శెలవు తీసుకుంటున్నప్పుడు, ధర్మజునికి మాత్రమే అర్థమయ్యేటట్లు విదురుడు యిలా అన్నాడు 'తెలివిగల విరోధ కుతంత్రమును పసిగట్ట గలిగిన వారే ఆపదనుండి తప్పించుకోగలడు. అరణ్యమునే దహించ గల అగ్ని, భూమిలో కన్నము వేసి దానిలో వుంటున్న ఎలుకను ఏమీ చేయజాలదు.'

విదురుడు రహస్యంగా లక్కభవనములో నుంచి నదీ తీరం వరకు ఒక స్వరంగమార్గమును నిర్మింపచేసి, పాండవులకు ఈ విషయాన్ని రహస్యంగా తెలియజేశాడు. లక్క భవనానికి నిప్ప అంటించడానికి పురో



Sri Vidyabharati Book Centre, Tirupati

CC-O. In Public Domain. Digitized by eGangotri

21. ఘటోత్కచుని జననం

భీముడు తన తల్లిని మెడమీదను, నకుల సహదేవులను భుజాలమీదను ఎక్కించుకొని ధర్మార్జునులను తన బాహువులతో పట్టుకొని తీసుకుని పోయినాడు. చాలా దూరం పయనించిన తర్వాత వారందరు చనుడు ఒక సంవత్సరకాలము వేచియున్నాడు. కాని ధర్మజుడు ఒకరోజు తన సోదరులను పిలిచి తాము తప్పించుకునే మార్గాన్ని వివరించాడు. భీముడు యుధిష్ఠిరుని ఆజ్ఞప్రకారం నడిరాత్రి ఆ భవనానికి నిప్పంటించి తన తల్లి సోదరులతో సహా స్వరంగమార్గం ద్వారా సురక్షితంగా నదీతీరానికి చేరుకున్నారు. భీముడు నిప్పంటించే సమయానికి ఆ భవనంలో పురోచనునితో పాటు ఒక అడవి స్త్రీయు, ఆమె ఐదుగురు కుమారులు వున్నారు. ఆ భవనం వీరితో పాటు ధగ్ధమై బూడిద అయిపోయింది. పాండవులు దక్షిణదిశగా అనేక రోజులు పయనించారు.

అగ్ని ప్రమాదం జరగడంతో పాండవులు, కుంతి చనిపోయారనే వార్త వ్యాపించింది. ప్రజలంతా దుఃఖి తులయ్యారు. దురోధనుడు హుటాహుటి ఆ ప్రదేశానికి వచ్చి దుఃఖాన్ని నటించాడు. తన విరోధులు మరణించినందుకు లోలోన ఆనందించాడు.



Bharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అలసిపోయారు. ఒక వటవృక్ష ఛాయలో విశ్రమించి గాఢనిద్రలో మునిగిపోయారు.

దగ్గరలో వున్న ఒక వృక్షము మీద హిడింబి అనే రాక్షసి తన సోదరుడైన హిడింబుడనే రాక్షసునితో వసిస్తూ ఉన్నది. ఆహారం కోసం వెదుకుతూ వెళ్ళి మండగా హిడింబుడు సమీపంలోనే మానవులున్న వాసన వసిగట్టాడు. హిడింబిని పిలిచి ఆ వాసన ఎక్కడి నుంచి వస్తున్నదో కనుగొనమన్నాడు. ఆమె మానవుల వాసనను అనుసరించి వెళ్ళి ఒక వృక్షనీడన నిద్రిస్తున్న పాండవులను చూసింది. ధృడకాయుడు ఆజానుబాహుడయిన భీమును చూచి వెంటనే ప్రేమలో పడిపోయింది అతన్ని ఎలాగైనా పెళ్ళిచేసుకోవాలనే తీవ్రవాంఛ కల్గి ఒక అందమైన యువతిగా మారిపోయి భీమును ఆకర్షించడానికి ముసిముసి నవ్వులతో వచ్చింది. ఆతన్ని సమీపించి, 'అయ్యా! మీరెవరు? ఈ అడవి మా అన్న హిడింబునికి చెందింది అని తెలుసా? నరమాంస భక్షకుడైన ఆతడు మిమ్ము చూచాడంటే వెంటనే పట్టి తినివేస్తాడు. కానీ నిన్ను నేను వివాహం చేసుకోవాలని ఆశిస్తున్నందువల్ల నిన్ను కాపాడాలనుకుంటున్నాను' అన్నది. అంతలో హిడిం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బుడు తన సోదరిని వెదుక్కుంటూ వచ్చి, భీముణ్ణి, యితర్లను చూచాడు. భీమ హిడింబుల మధ్య ఘోర యుద్ధం జరిగింది. చాలాసేపు పోరాడిన తర్వాత భీముడు హిడింబుని చంపివేశాడు. ఇప్పుడు నిరాశ్రయురాలైన హిడింబి కుంతీదేవిని భీమునితో వివాహం చేయమని బ్రతిమాలింది. ఆమె మాటలకు కరిగి తుదకు భీమునితో హిడింబిని వివాహం చేసుకోమని చెప్పింది. భీముడు తల్లిమాటను శిరసావహించాడు. కాలక్రమేణ వారికి ఘటోత్కచుడనే కుమారుడు కలిగాడు. తర్వాత కొన్ని రోజులకు పాండవులు హిడింబిని, ఘటోత్కచుని వీడ్కొని ముందుకు బయలుదేరారు. 'మే మిరువురము మీకు సేవచేయటానికి సిద్ధంగా వున్నాము. మీరు ఎక్కడవున్నా మమ్ము తలచుకున్న మరుక్షణమే మీ ముందర వుంటాం. మీకు సహాయం చేస్తాం' అన్నారు హిడింబి ఘటోత్కచులు.

22. ఏకచక్ర నగరంలో పాండవులు

పాండవులు ఎన్నో కష్టనష్టముల కోర్చుకుంటూ అడవుల వెంబడి సంచరించసాగారు. ఒకసారి మార్గంలో వ్యాసమహర్షిని వారు దర్శించి, ఆశీర్వాదాలు పొందారు. వ్యాసుడు కుంతిని ఓదారుస్తూ, 'అమ్మాయీ! కలిమిలేములు కావడికుండలు. ప్రతివారు ప్రారబ్ధాన్ని అనుభవింపక తప్పదు. మీకు మంచిరోజులు తప్పక వస్తాయి. అంతవరకు ఓర్పు వహించి ఉండండి' అంటూ వారిని ఆశీర్వదించి వెళ్లిపోయాడు.

వ్యాసుని సలహా ప్రకారము వారు బ్రాహ్మణ వేషాలు ధరించి ఏకచక్రపురం చేరి ఒక బ్రాహ్మణుని యింట బసచేశారు. ప్రతిరోజూ భిక్షాటన చేసి తెచ్చిన ఆహారాన్ని కుంతి రెండు సమభాగాలు చేసేది. ఒక భాగం భీమునికి. రెండో భాగం తనకు మిగతా సోదరులకు. తోడేలు వంటి ఆకలి గల భీమునికి భిక్ష ద్వారా లభించే ఆహారం ఎలా సరిపోతుంది? అతడు రోజు రోజుకు చిక్కిపోవడం వల్ల కుంతికి ఆందోళన కలింది.

ఒకరోజు వారందరు భిక్షకు వెళ్లగా, భీముడు మాత్రం తన తల్లితో వుండిపోయాడు. అప్పుడు వారి యింటి యజమాని బిగ్గరగా రోధించడం వారు విన్నారు. విషయమేమిటో కనుక్కోవడానికి కుంతి లోనికి వెళ్లింది. బ్రాహ్మణుడు, ఆతని భార్య, యిద్దరు బిడ్డలు పరస్పరం కౌగిలించుకుని ఏడుస్తున్నారు. కుంతి వారిని ఓదార్చి వారి ఏడ్పుకు కారణం అడిగింది. అప్పుడు ఆయన యిలా అన్నాడు 'ఈ నగరం బకాసురుడనే రాక్షసుని అధీనంలో వుంది. ఆతడు అడవిలోనుండి నగరంలో చొరబడి విచ్చలవిడిగా మానవులను చంపి, నగరమును సర్వనాశనం చేయసాగాడు. చివరకు రాజు పారిపోయాడు. అప్పుడు ప్రజలందరు ఆ రాక్షసుని వద్దకు వెళ్లి ఒక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం వల్ల రాక్షసుడు నగరానికి వచ్చి ప్రజలను నాశనం చెయ్యటం మానేశాడు. దానికి బదులుగా ప్రజలు ప్రతిరోజూ ఆతనికి ఒక ఎద్దుల బండి నిండుగా ఆహారం పంపేవారు. ఆతడు ఆ ఆహారముతో పాటు బండితో వచ్చిన వానిని కూడా తినేసేవాడు. ఈ రోజు ఆహారం పంపవలసింది నా వంతు. మాలో ఒకరు వెళ్లి తీరాలి. అందుకే ఈ రోదన'. కుంతి లోనికి వెళ్లి భీమునితో సంప్రదించి ఆ బ్రాహ్మణునితో, 'అయ్యా! మీరు ఏడవకండి. నాకు ఐదుగురు పుత్రులున్నారు. వారిలో ఒకడు రాక్షసునికి ఆహారం తీసుకువెళతాడు' అన్నది. కానీ అందుకు బ్రాహ్మణుడు "అమ్మా మా కొరకు, మా అతిథులు ఎందుకు బాధపడాలి" అని సమ్మతించలేదు. కాని కుంతి 'మీరేం భయపడకండి. నా కుమారుడు దివ్యశక్తులు గలవాడు. అవలీలగా ఆ రాక్షసుని సంహరిస్తాడు' అని నచ్చచెప్పింది.

ఈ విషయం మిగతా సోదరులకు తెలియగా, వారు భీమును పంపటానికి యిష్టపడలేదు. తమ ఉనికి దుర్యోధనునికి తెలుస్తుందని భయపడ్డారు. అంతేకాక, దుర్యోధనుడు అపహరించిన తమ రాజ్యాన్ని తిరిగి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పొందటానికి భీముడే వారికి బలము, వారికి అండ. కాని చివరకు భీముడు ఆ నరహంతకునితో పోట్లా డటానికి అంగీకరించారు.

భీముడు వివిధ ఆహార పదార్థములను ఎద్దుల బండి లోకి ఎక్కించుకుని అడవికి బయలుదేరాడు. రాక్షసుడు ఉన్న కొండ చేరిన వెంటనే భీముడు బండి నుండి ఎద్దులు విప్పి ఆ బండెడు ఆహారాన్ని తానే స్వాహా చేయసాగాడు. భయంకర రూపుడైన ఆ రాక్షసుడు తనకోసం తెచ్చిన ఆహారాన్నంతా యింకొకడు కాజే స్తుండడం చూచి ప్రచండ కోపంతో గర్జిస్తూ ముష్టి ఘాతాలతో భీమును నొప్పించసాగాడు. కానీ మహా బలశాలియైన భీముడు వాటిని పట్టించుకోకుండ ఆహా రాన్ని తృప్తిగా తింటూనే ఉన్నాడు. కడవల నిండా పాయసము, పెరుగు త్రాగాడు. ఇలా నెమ్మదిగా ఆహారాన్నంతా పూర్తిగా తిని, నీళ్లు త్రాగి, ముఖము కడుగుకొని తర్వాత ఆ రాక్షసునితో యుద్ధానికి తల పడ్డాడు. ఇద్దరికీ ఘోరయుద్ధం జరిగింది. తుదకు బకాసురుని బంతిలాగా అవలీలగా పైకెత్తి గిరగిర త్రిప్పి భూమికేసి కొట్టాడు. ఆ దెబ్బతో భీకరా రావం చేస్తూ ఆ అసురుడు మరణించాడు. మృత కళేబరాన్ని నగరద్వారం వద్ద పడేసి నిశ్శబ్దంగా యింటికి తిరిగి చేరుకున్నాడు.

మరుసటి ఉదయం నగర ద్వారం ముందు పడవున్న బకాసురుని మృత కళేబరమును చూడడానికి నగరమే తరలి వచ్చింది. అందరూ ఆనందంతో గంతులు వేయ సాగారు.

23. ద్రౌపది – మహాభారత కథానాయకి

పాంచాల రాజైన ద్రుపదునికి సంతానప్రాప్తి కలు గలేదు. ద్రోణుడు తనకు గావించిన అవమానంతో అతనిని ప్రతిదెబ్బ తీయడానికి తగిన పుత్రునికోసం ఒక

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఋషి సలహాపై ఒక యజ్ఞం తలపెట్టాడు దృపదుడు. యజ్ఞంవల్ల పుత్రుడు కలగాలని, అతని ద్వారా తనకు కలిగిన అవమానానికి ప్రతిక్రియ చేయాలని ఆశిస్తున్నాడు.

యజ్ఞం పరిసమాప్తి సమయంలో అందుండి తేజోవంతుడైన ఒక పురుషుడు ఉద్భవించాడు. అతడు అగ్నిజ్వాల వలె వెలుగుతున్నాడు. అదే సమయంలో ఆకాశవాణి, 'అగ్ని శిఖలా వెలుగుతున్న ఈ యువకుడు నీ కుమారుడు. ఈతనికి దృష్టద్యుమ్నుడని పేరు పెట్టు. కాలక్రమంలో ఈతడు ద్రోణునిపై ప్రతిచర్య తీసుకుంటాడు' అని పలికింది. తర్వాత అగ్నిగుండంలో నుండి ఒక అపురూప లావణ్యములు గల ఒక కన్య కూడ ఉద్భవించింది. ఆమెకు 'కృష్ణా' అని పేరు పెట్టారు. తర్వాత దృపదుని కుమార్తె గావున ద్రౌపది అని పిలువబడింది. దృపదుడు పరమానంద భరితుడయ్యాడు.

పాండవులు ఏకచక్రపురంలో నున్నప్పుడు ద్రుపదుడు ద్రౌపదికి స్వయంవరం చాటించినట్లు విన్నారు. తల్లి సమ్మతంతో వారు బ్రాహ్మణ వేషంలో యితర బ్రాహ్మణులతో కలిసి పాంచాల దేశానికి బయలుదేరారు. స్వయంవరంలో పాలొనటానికి చాలా దూరం ప్రయాణం చేసి అలసిన పాండవులు ఒక కుమ్మరి యింటిలో బసచేశారు. తర్వాత సుందరంగా అలంకరింపబడ్డ పట్టణం చూడడానికి బయలుదేరారు. కన్నులకు, వీనులకు విందుగొలిపే సంగీతము, నృత్యము, క్రీడలు పదునాలుగు రోజులు నడచినయి. స్వయంవరం రోజున బ్రాహ్మణ వేషంలో ఉన్న పాండవులు బ్రాహ్మణుల మధ్య వెళ్లి కూర్చున్నారు. ఆ స్వయంవరంలో ఎన్నో చోట్లనుండి వచ్చిన ఎంతోమంది యువరాజులు ఆశీనులైయున్నారు. వారిలో దుర్యోధనుడు, కర్ణుడు, శ్రీకృష్ణుడు కూడ వున్నారు. మండపమంతా క్రిక్కిరిసిపోయి వున్నది.

అందరు తమ తమ ఆసనములను స్వీకరించిన తర్వాత దృష్టద్యుమ్నుడు ద్రౌపదిని స్వయంవర మంటపానికి తీసుకువచ్చాడు. అందంగా అలంకరించుకున్న ద్రౌపది దేవకన్యలా మెరసిపోతోంది. దృపదుడు ఆమెను తీసుకొని వచ్చినాడు. మధుర వాద్యాలు చెలరేగుతుండగా ఏనుగుపై ఎక్కి సభాంగణం చేరుకున్నది. పట్టు దుకూలాలలో సౌందర్యరాశిగా వెల్గొందుతూ, ఆమె ఏనుగు నుండి, చేత పుష్పహారము దాల్చి, అత్యంత మార్దవంతో అందు ప్రవేశించింది. దృష్టద్యుమ్నుడు ఆమెను సభాంగణము మధ్యలోనికి తెచ్చి గంభీరమైన వాక్కులతో యిలా ప్రకటించాడు "ఇదిగో రాకుమారి. ఇదిగో ధనువు. ఈ మత్స్యయంత్రమును మీరు చూస్తున్నారు కదా! నీళ్లలో కనిపిస్తున్న ప్రతిబింబమును చూచి పైన గిరగిర తిరుగుతున్న బంగారు చేపను ఆ యంత్రము యొక్క రంధ్రములో నుండి వరుసగా ఐదుసార్లు ఛేదించు వీరుని మా ద్రౌపది వరిస్తుంది."

ఎంతో మంది యువరాజులు ప్రయత్నించారు కాని విఫలులైనారు. వారు ఆ విల్లును సైతం ఎత్తలేకపోయారు. కొందరు అతి ప్రయాసతో ఆ విల్లును ఎత్తారు. కాని అలసటకు స్పృహ తప్పి పడిపోయారు. అందరి ఆశలు అడియాసలైనయి. వీరందరి దుర్దశను చూచి కర్ణుడు ముందుకు వచ్చాడు. సునాయాసంగా విల్లును తీసి బాణం సంధించాడు. ఆతన్ని చూచి ద్రౌపది, 'నేను సూతపుత్రుని వరింపజాలను' అంది. కర్ణుడిక చేసేదిలేక విల్లంబులను పారవేసి ఒక్కసారి సూర్యునివైపు దృష్టి సారించి తన స్థానంలో కూర్చున్నాడు. తర్వాత శిశుపాలుడు, జరాసంధుడు, శల్యుడు, దుర్యోధనుడు మున్నగు మహారాజులందరూ ప్రయత్నించి విఫలులయ్యారు. ఎవరూ దీనిని సాధించ లేక పోవడంతో మహారాజులందరిని అవమానించడానికి కావాలనే ద్రుపదుడు యిలా చేశాడనే వదంతి బయలుదేరింది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అప్పుడు విద్యుత్తీగలా బ్రాహ్మణుల మధ్య నుండి లేచాడు అర్జునుడు. క్షణంలో ఆ విల్లును సునాయాసంగా ఎత్తి మానసికంగా శ్రీకృష్ణుని ప్రార్థిస్తూ ఐదు బాణాలను వరుసగా వదలి అవలీలగా మత్స్యయంత్రం ఛేదించాడు. ఆ బాణ వేగానికి యంత్రం కూలి నేల వడింది. అర్జునుని అంగ సౌష్ఠవము చూచి ద్రౌపది సమ్మోహితురాలయింది. ఆమె వయ్యారంగా వచ్చి వరమాలను అర్జునుని కంఠంలో వేసింది. సమావిష్టులైన యువరాజులందరు ఈ అవమానాన్ని సహించలేక ద్రుపదుని మీదికి లేచారు. కానీ భీమార్జునులు వారినందరిని ఎదుర్కొని నిర్వీర్యులనుగా చేసి ద్రౌపదితో సహా పాండవులందరు తామున్న కుమ్మరి యింటికి వెళ్లారు.

సోదరులందరు బయటనుండి సంతోషంతో, 'అమ్మా! మేము నీ కొక బహుమతిని తెచ్చాము' అన్నారు. కుంతి యింటి లోపల నుండే 'అందరూ సమంగా పంచుకోండి' అంది. వారు తెచ్చిన బహుమతి ఎలాంటిదో ఆమెకెలా తెలుస్తుంది? కాని ద్రౌపదిని చూచిన వెంటనే ఆమె తన మాటలకు పశ్చాత్తాప పడింది. కాని తన భావములను వెలిపరచక, 'లోపలికి రామ్మా! ఈ యింటిలో నీకు స్వాగతము' అన్నది. ద్రౌపది కుంతీదేవికి నమస్కరించింది. తల్లి మాట ప్రకారం ఐదుగురూ ద్రౌపదిని వివాహం చేసుకోకుండా తప్పింది కాదు. ఆ సమయానికి కృష్ణ బలరాములు అక్కడికి చేరుకున్నారు. కుంతీదేవి మరెవరో కాదు, శ్రీకృష్ణుని తండ్రి వసుదేవుని చెల్లెలు. అందువలన కృష్ణునికి మేనత్త అవుతుంది కుంతి. అందుచేత పాండవులకు శ్రీకృష్ణుడు ఆప్తబంధువు అయ్యాడు. స్వయంవరంలో చూచినప్పుడు వారిని తాము ఆప్తబంధువులుగా గుర్తించామని బలరాముడు అన్నాడు. వారు పాండవులను ఆశీర్వదించి వెళ్లిపోయారు. ద్రౌపది ఉదంతము, ఈ రకమైన వివాహానికి అనుజ్ఞ అనుకోకూడదు. తెలియక చేసినా ఎట్టి పరిస్థితులలోనైనా సత్యాన్ని పాటించటమే దీనిలోని నీతి.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పాండవులకు తెలియకుండా ద్రుష్టద్యుమ్నుడు వారిని వెన్నంటి కుమ్మరి యింటికి వెళ్లాడు. అచ్చట కుంతితో వారి సంభాషణను విన్నాడు. తర్వాత బలరామకృష్ణులు వారితో మాట్లాడిన పలుకులు విని వారు ఎవరో కాదని పంచపాండవులని తెలుసుకుని ఎంతో ఆనందిస్తూ తన తండ్రికి ఈ శుభవార్త చెప్పటానికి వేగంగా పరుగుతీశాడు. ద్రుపదుడు కూడా ఆనందించాడు. తక్షణం రాజమర్యాదలతో కుంతిని, పాండవులను ఆహ్వానించటానికి ఆజ్ఞాపించాడు. ద్రుపదుని ఆహ్వానంపై పాండవులు కుంతితో కూడా రాజభవనం చేరుకున్నారు. కాని పాండవులందరూ కలిసి ద్రౌపదిని వివాహం చేసుకోవటం ద్రుపదునికి ఇష్టం కాలేదు. ఆ సమయంలో వ్యాసమహర్షి అక్కడికి రావటం సంభవించింది. అప్పుడు వ్యాసమహర్షి "ద్రౌపది తన పూర్వజన్మలో శివుని ప్రార్థించి తనకు మంచి భర్త కావాలని కోరింది. అందువల్ల పరమేశ్వరుడు, రానున్న జన్మలో ఆమెకు జగదేకవీరులైన ఐదుగురు భర్తలవుతారని వరమిచ్చాడు. అందువల్ల ద్రౌపది ఈ పంచపాండవులను పరిణయమాడటంలో దోషం లేదు" అన్నాడు. సమస్య ఈ విధంగా చిక్కు విడిపోయింది. ఆ ప్రకారమే ద్రౌపది పంచపాండవుల వివాహం మహాత్ముడైన ధౌమ్యుని ఆధ్వర్యంలో జరిగింది. ద్రుపదుడు అనేక ధన కనక వస్తు వాహనాదులను, దాసదాసీ జనాలను పాండవులకు బహూకరించాడు. కుంతీదేవి కులవధువైన ద్రౌపదిని "అమ్మాయీ! సుఖంగా వుండు. భర్తలను భక్తితో కొలువుము. అతిథి అభ్యాగతులను ఆదరంతో ఆదరించు" అని దీవించింది.

24. పాండవులు హస్తినాపురం తిరిగి వచ్చుట.

పాండవులు యింకా జీవించి వుడడం మాత్రమే కాకుండ ద్రౌపదిని కూడా వివాహమాడటం వల్ల కుమిలి పోయాడు దుర్యోధనుడు. 'అర్జునుడు మాత్రం బ్రాహ్మణుడుగా మారువేషం ధరింపకున్నట్లయితే అతనికి ద్రౌపది లభించి వుండదు. అంతా విధివైపరీత్యమే' అన్నాడు ఓదారుస్తూ దుశ్శాసనుడు.

కానీ విదురుడు మాత్రం ఈ విషయం విని ఎంతో ఆనందించాడు. ఆతడు వెంటనే ధృతరాష్ట్రుని సమీపించి, 'కురుకులుల భాగ్యమా అంటూ ద్రౌపది వారికి కోడలయింది' అన్నాడు. వెంటనే ధృతరాష్ట్రుడు తన ప్రియ దుర్యోధనుడు స్వయంవరంలో పాంచాలిని జయించి వుంటాడని కలగన్నాడు. సంతోషంతో 'ఆహా! ఏమి భాగ్యము, ఏమి భాగ్యము. ద్రౌపది దుర్యోధనులకు ఘనంగా స్వాగతం చెప్పి తీసుకురండి' అని ఆజ్ఞాపించాడు. అప్పుడు విదురుడు పాండవులు యింకా జీవించి వున్నది, స్వయంవరంలో ద్రౌపదిని వివాహమాడింది పాండవులుగాని, దుర్యోధనుడు కాదని వివరించాడు.

విదురుని మాటలు ములుకుల్లాగా తన చెవికి సోకినా, బయటికి కనపడనీయక "పాండవులు కూడా నా పుత్రులే కదా! అందువల్ల ద్రౌపది నా కోడలే" అన్నాడు సంతోషం నటిస్తూ. విదురుడు వెళ్లిన తర్వాత దుర్యోధనుడు, కర్ణుడు వచ్చారు. దుర్యోధనుడు తండ్రిని సమీపించి "నేను విదురుని సమక్షంలో ఏమీ అనటానికి సాహసించలేదు. నీవు ఎందుకు పాండవులను శ్లాఘించావు. నీ విరోధుల ఐశ్వర్యాన్ని నీదిగా భావిస్తున్నావు. మనమిప్పుడు పాండవులను దుర్బలులను చేసేలా నడుచుకోవాలి. దానికి నీ సలహా ఏమిటి?" అన్నాడు.

"ప్రియ పుత్రా! నీ మాటలు నిజమే. కాని పాండవుల మీద మన ద్వేషము విదురునికి బయటపడేటట్లు మనం నడుచుకో గూడదు. అందుకే విదురునితో అలా అన్నాను" అన్నాడు ధృతరాష్ట్రుడు.

దుర్యోధనుడు పాండవుల మధ్య అంతఃకలహాలు సృష్టించాలని కోరాడు. అటువంటి కుట్రలు కూడదని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వారిని యుద్ధంలో పూర్తిగా ఓడించటమే మంచిదని తండ్రి. నిక్కడా ఈ రాజ్యము పాలించే హక్కు న్నాడు కర్ణుడు. ఎలాంటి చర్య తీసుకోవటానికి ముందు భీష్మద్రోణుల సలహా అడగాలి అన్నాడు ధృతరాష్ట్రుడు. పాండవులు జీవించి ఉండటం విని ఆనందపడిన భీష్ముడు ధృతరాష్ట్రునితో పాండవులకు అర్ధరాజ్యం యివ్వవలసిందిగా సలహా యిచ్చాడు. ద్రోణుడు కూడా దాన్ని ఆమోదించాడు. కాని కర్ణుడు కోపోద్రిక్తుడై "కురువంశజుల ఉప్పు తింటున్న ద్రోణుడు కూడా యిలా సలహా యివ్వటం ఆశ్చర్యంగా వుంది. మహా రాజు యితరులు ఇచ్చిన సలహాలను చక్కగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలి" అన్నాడు ధృతరాష్ట్రునితో. తికమక పడుతూ ధృతరాష్ట్రుడు విదురుని వైపు చూడగా విదురుడు కూడా 'భీష్మద్రోణుల సలహా ఉచితమైనదే' అన్నాడు. చివరకు ధృతరాష్ట్రుడు విదురునితో "నీవు, భీష్ముడు, ద్రోణుడు చెప్పిన మాటలు న్యాయంగా వున్నయి. రాజ్యంపై నా కుమారులకున్న హక్కు పాండవులకు కూడా వున్నది" అన్నాడు. ఇక గత్యంతరం లేక విదురుని పంపి పాండవులను, ద్రౌపదిని హస్తినాపురం తీసుకురమ్మన్నాడు.

విదురుడు వెంటనే పాంచాల దేశం బయలుదేరాడు. ధృతరాష్ట్రుని తరపున ద్రుపదుని కోరి పాండవులను హస్తినాపురం తీసుకువచ్చాడు. పాండవులను చూచి ప్రజలు ఆనందంతో గంతులు వేయసాగారు. పాండవులను ఆహ్వానించటానికి నగరం ఎంతో చక్కగా అలంకరింపబడింది. పాండవులు కుంతి, ద్రౌపది సమేతులై శ్రీకృష్ణునితోపాటు రాజప్రాసాదం ప్రవేశించారు. పెద్దలందరికి పాదాభివందనం చేసి, వారి ఆశీర్వాదాలు పొందారు. కొంత సేద తీర్చుకున్న తర్వాత ధృతరాష్ట్రుడు భీష్ముడు పాండవులకు కబురంపారు.

25. పాండవుల కొత్త రాజ్యము

కుశల ప్రశ్నల తర్వాత ధృతరాష్ట్రుడు ధర్మజునితో "నేను పాలిస్తున్న ఈ రాజ్యానికి మూలకారకుడు నీకన్నా ఈ రాజ్యము పాలించే హక్కు వున్నది. అందువల్ల ఖాండవ ప్రస్థమునకు వెళ్లి సగము రాజ్యమును నీవు పాలించు" అన్నాడు.

ధృతరాష్ట్రుని పలుకులు శిరసావహించి ధర్మజుడు ఖాండవ ప్రస్థమునకు బయలుదేరారు. శ్రీకృష్ణుడు ముందు నడువగా ఒక ఊరేగింపుతో వారు అరణ్యం ప్రవేశించారు. వేదావ్యాసుని సలహాపై ఒక మంచి చోటును ఎన్నుకుని ఒక చక్కని నగరమును నిర్మాణము చేశారు. దానికి ఇంద్రప్రస్థము అని పేరు పెట్టారు. ఆ నగరము ఇంద్రుని అమరావతి వలె శోభించి లోకములో అందరి మన్ననలు పొందింది. తన సోదరులతో యుధిష్ఠిరుడు తన వంశపు రాజుల సాంప్రదాయానుసారం న్యాయసమ్మతంగా రాజ్యాన్ని పాలించసాగాడు.

ఒకరోజు నారదుడు పాండవులను చూడటానికి వచ్చాడు. అర్ఘ్య పాద్యాదులతో వారు ఆయనకు స్వాగతమిచ్చారు. పాండవులందరికి ఒకే భార్యయైన ద్రౌపది విషయంలో వారిని హెచ్చరించటానికే ఆయన వచ్చాడు. అతడు వారితో "మీకు సుంద ఉపసుందులు అను సోదరులను గూర్చి చెపుతాను. వారిరువురు ఎంతో అన్యోన్యంతో ఒకే రాజ్యాన్ని పాలిస్తూ ఒకే సింహాసనంపై కూర్చుంటూ, ఒకటిగా భుజిస్తూ, ఒకే శయ్యపై నిద్రించేవారు. ఇంత అన్యోన్యంగా వుండి కూడా తిలోత్తమ అనే సుందరిని పొందటానికై ఒకరితోనొకరు పోట్లాడుకొని తుదకు మరణించారు. అందువల్ల మీరందరూ అప్రమత్తులై వుండి మీ స్నేహానికి ఆటంకం రాకుండా చూసుకోవాలి" అని హితవు చెప్పాడు.

ఈ కథలోని గుణపాఠాన్ని విన్న పాండవులు ఒక నిర్ణయానికి వచ్చారు. ద్రౌపది ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క సోదరుని యింట గడుపవలయును. ఆమె అలా వుంటున్నప్పుడు మరొక సోదరుడు వారి ఏకాంతంలో ప్రవేశించటం జరిగితే అందుకు ప్రాయ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్చిత్తంగా అతడు పన్నెండేళ్లు తపస్సు చేసుకోవటానికి వనములకు వెళ్లిపోవాలి.

26. అర్జునుడు స్వేచ్ఛానుసారము తపస్సుకు వెళ్లుట.

ఒకరోజు ఒక బ్రాహ్మణుడు తన పశువులను దొంగలు దొంగిలించుకు పోతున్నారని అర్జునుని వద్ద ఫిర్యాదు చేశాడు. అప్పుడు అర్జునుడు తాను ఆ ఆవులను విడిపించి యిస్తానని ఆయుధములు తీసుకోవడానికి వెళ్లాడు. కానీ తన విల్లు ధర్మజుని యింట ఉండింది. అప్పుడు ద్రౌపది ధర్మరాజుతో ఉండింది. వారిద్దరు ఏకాంతంలో ఉండటం చూచి అర్జునుడు ఆ గదిలోనికి వెళ్లడానికి సంకోచించాడు. కానీ విల్లు ఎలాగైనా తీసుకురావాలి కదా! వేరు గత్యంతరం లేక ఒక అంగలో తన విల్లు తీసుకుని బయటికి వచ్చేశాడు. దొంగలను తరిమి వారి నుండి పశువులను విడిపించి బ్రాహ్మణునికి అప్పగించాడు. తిరిగి వచ్చిన తర్వాత ధర్మజుని దగ్గరికి వెళ్లి "మనం చేసుకున్న ఒప్పందం నేను అతిక్రమించాను. అందువల్ల నేను పండ్రెండేండ్లు తీర్థయాత్రలకు వెళ్లుతాను' అన్నాడు.

యుధిష్ఠిరుడు కలత చెందాడు. తమ్మునికి 'నచ్చచెబుతూ, "నీవు కావాలని నా యింటిలో అడుగు పెట్టలేదు. అందువల్ల నీవు చేసిన పనిలో దోషం లేదు. నీవు వెళ్లడం నేను అనుమతించను" అన్నాడు. కానీ అర్జునుడు తాను వెళ్లి తీరుతానని పట్టుపట్టాడు. తన అన్నను ఒప్పించి పన్నెండేళ్లు శిక్షను అనుభవించటానికి వెళ్లాడు.

నదులూ, అరణ్యాలూ, పట్టణాలూ దాటుకుంటూ



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తుదకు గంగానది ఉద్భవించే గంగోత్రి చేరుకున్నాడు అర్జునుడు. అచ్చట కొన్ని రోజులుండి తర్వాత దక్షిణ సముద్రతీరాన వయనించాడు. అక్కడ అనేకమంది ఋషులున్నారు. ఒకచోట ఐదు సుందర సరోవరాలు అతనికి కనిపించాయి. కానీ ఎవ్వరూ అందులో దిగడం లేదు. విచారిస్తే, అందులో ఐదు పెద్ద మొసళ్లున్నాయని ఆ సరోవరంలో దిగే వారిని అవి పట్టి తినేస్తాయని చెప్పారు. కాని సాహసవంతుడైన అర్జునుడు సరోవరంలో స్నానం చేయడానికి దిగాడు. వెంటనే ఒక పెద్ద మొసలి ఆతని కాలు పట్టుకుంది. ధైర్యంతో అర్జునుడు ఆ మొసలిని సరోవరంలో నుండి ఒడ్డుకు లాగాడు. నీళ్ల నుండి బయటపడిన వెంటనే ఆ మొసలి సర్వాభరణ భూషితురాలైన ఒక అంద మైన స్త్రీగా మారిపోయింది.

ఆమె అర్జునునితో "నేను 'వర్గ' అనే అప్సరసను. నేను నా నలుగురు స్నేహితులతో వెళుతూ దారిలో ఒక బ్రాహ్మణుని చూచాము. అతనిని మోహింపజే యాలని ప్రయత్నించాము. ఆతడు మాపై కోపించి మొసళ్లుకండని శపించాడు. మేము క్షమించమని బ్రతి మాలేసరికి ఆయన కనికరించి వంద సం||ల తర్వాత ఒక సత్పురుషుడు మమ్ము నీళ్లనుండి బయటికి లాగు తాడని, అప్పుడు శాపవిముక్తి కలుగుతుందని చెప్పాడు," అన్నది. అర్జునుడు ఆమె స్నేహితులను కూడ శాప విముక్తులను చేశాడు. ఆ తర్వాత అతడు మరింత దక్షిణముగా వెళ్లి ద్వారక సమీపంలో వున్న ప్రభాస తీర్థం చేరుకున్నాడు.

అది తెలిసి శ్రీకృష్ణుడు, అర్జునుని కలుసుకోవడానికి ప్రభాస తీర్థం వచ్చాడు. కృష్ణార్జునులు నరనారాయణులు కాబట్టి ఒకరినొకరు కౌగిలించుకుని కుశల ప్రశ్నలు వేసు కున్నారు. అచ్చట కొన్నాళ్లుండి తర్వాత ద్వారకకు సమీపముననున్న రైవతక పర్వతానికి వెళ్లారు. శ్రీకృ ష్ణుడు ముందుగానే తమ రాకను తెలియజేసినందువల్ల, అచ్చట వారు సౌకర్యంగా వుండడానికి అన్ని వస తులూ సమకూర్చబడ్డాయి. అచ్చట కూడా కొన్ని రోజులుండి తర్వాత వారు యాదవులకు రాజధానియైన ద్వారకకు బయలుదేరారు. శ్రీకృష్ణుడు బలరామునికి ముందుగానే కబురు పంపడంవల్ల పాండవ వీరుడైన అర్జునునికి ద్వారకలో ఘనస్వాగతం లభించింది. నగర ప్రజలు బారులు తీర్చి నిలబడి స్వాగతం పలికారు. వారికి అర్జునుడు కృతజ్ఞతాభివందనం చేశాడు. తర్వాత అర్జునుని శ్రీకృష్ణుడు అంతఃపురానికి తీసుకువెళ్లాడు. శ్రీకృష్ణుని వాసస్థలమంటే సామాన్యమా? అది స్వర్గం లాగా వున్నది. శ్రీకృష్ణుని సాంగత్యములో చాలా రోజులు గడిపాడు అర్జునుడు.

27. సుభద్రా పరిణయం

కొన్ని రోజుల తర్వాత రైవతక పర్వతముపై ఒక పెద్ద పండుగ జరిగింది. ఆ పండుగలో అర్జునుడు ముఖ్య అతిథిగా గౌరవింపబడ్డాడు. ఆ పండుగలో ఆనం దోత్సాహాలతో గడపటానికి యాదవులందరూ అచట సమావేశమయ్యారు. ఆ జన సమూహం మధ్య కృష్ణుని సోదరియైన సుభద్రను చూచాడు, అర్జునుడు. మొదటి చూపులోనే ఆమె అర్జునుని ఆకర్షించింది. అర్జునుని మనస్సును అర్థం చేసుకున్న కృష్ణుడు చిరునవ్వుతో, "ఏం బావా! నీ ముఖం చూస్తే నీవు హఠాత్తు ప్రేమలో పడినట్లగుపిస్తున్నదే! నీవు నా చెల్లెలివల్ల ఆక

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తగిన ఏర్పాట్లు చేస్తాను" అన్నాడు.

అర్జునుడు బిడియముతో, "ఇలాంటి అందకత్తె ఎవరిని ఆకర్షించదు? ఆమె నా భార్య అయితే నేను జీవితంలో సుఖపడతాను. నాకు ఆమె ఎట్లు లభిస్తుందో చెప్ప" అన్నాడు. 'బావా! క్షత్రియ ధర్మం ప్రకారం స్వయంవరం ద్వారానైనా కన్యను చేపట్టాలి లేదా బలాత్కారంగా ఆమెను తీసుకుపోయి పరిణయం చేసుకోవాలి,' అన్నాడు శ్రీకృష్ణుడు. శ్రీకృష్ణుడు తన చెల్లెలిని అపహరించి తీసుకువెళ్లి పోవాలని చెబుతున్నాడని గ్రహించాడు అర్జునుడు. కాని దానికి ముందు తన అన్నగారైన ధర్మజుని అనుమతిని పొందడానికి ఆయనకు కబురు పంపాడు. ధర్మజుడు సంతోషంగా దానికి అంగీకరించాడు.

అర్జునుడు శ్రీకృష్ణుని రథమును తీసుకొని తగిన తరుణం కోసం వేచియున్నాడు. ఒకరోజు సుభద్ర రైవతక పర్వతంమీద ఉన్న దేవాలయానికి వెళ్లింది. అర్జునుడు ఆ దేవాలయం వద్ద వేచి వుండి, ఆమె పూజ ముగించి బైటికి రాగానే ఆమెను మెల్లగా ఎత్తి రథంలో నుంచుకొని ఇంద్రప్రస్థానికి దారి తీశాడు. ఆమె అంగరక్షకులు పెద్దగా అరుస్తూ ద్వారకలో వున్న బలరామునికి ఈ విషయం చెప్పారు. బలరాముడు కోపోద్రిక్తుడై అర్జునునికి శాస్తి చెయ్యాలని నిశ్చయించాడు. తక్షణమే యాదవ ముఖ్యులందరు తాము అనుసరించవలసిన విధానాన్ని గూర్చి మంత్రాలోచన జరపడానికి సభ జరిపాడు. అందరూ బలరాముని సమర్థించారు. కాని శ్రీకృష్ణుడు మాత్రం మౌనంగా వున్నాడు. శ్రీకృష్ణుని మౌనం పసిగట్టిన బలరాముడు "కృష్ణుడు ఏమీ మాట్లాడలేదు. ఆతని మనస్సులో ఏమున్నదీ తెలుసుకోకుండ మనం ఎలాంటి చర్య తీసుకోలేము. ఊరక అరచి ప్రయోజనం లేదు. అందువల్ల కృష్ణుని ఉద్దేశమేమిటో కనుక్కుందాం" అన్నాడు.

అప్పుడు ప్రశాంతంగా కృష్ణుడు, "అర్జునుడు మన వంశగౌరవాన్ని అవమాన పరచలేదు. బదులుగా మన కీర్తిని వృద్ధి చేశాడు. ఈ సంబంధం సబబుగా వున్నది. పైగా సుభద్ర కూడ ఆతన్ని చూచి యిష్టపడ్డది. అర్జునుడు మన సుభద్రకు అన్ని విధాలా తగిన వరుడు. పరమేశ్వరుడు తప్ప ఈతన్ని ఎవరు ఎదురించలేరు. అందువల్ల మనము ఆతన్ని సాదరంగా ఆహ్వానించి వివాహానికి ఏర్పాట్లు చేయడం మంచింది" అన్నాడు.

శ్రీకృష్ణుని మాటలు వారికి ఉపశమనం కలిగించాయి. శ్రీకృష్ణుని సలహా ప్రకారం అర్జున సుభద్రల వివాహం ఘనంగా జరిగింది. అర్జునుడు ఒక సం||ము భార్యయైన సుభద్రతో గడిపి మిగిలిన కాలము పుష్కరతీర్థంలో గడిపాడు. పండ్రెండేండ్లు గడువు పూర్తి అయిన తర్వాత యింద్రప్రస్థం చేరుకున్నాడు. అచ్చటి స్త్రీలు సుభద్రకు ఘనస్వాగతం పలికారు. అర్జునుడు ఇంద్రప్రస్థానికి తిరిగి వచ్చిన విషయం విని బలరామ కృష్ణులు అనేక బహుమతులతో అచ్చటికి విచ్చేశారు.

కొంతకాలానికి సుభద్ర అభిమన్యుడనే కుమారుని కన్నది. అనేక శుభలక్షణాలతో ఉన్నాడు ఆ శిశువు. ఈ శుభ సమయంలో ధర్మజుడు పదివేల గోవులను, బంగారు నాణెములను విప్రులకు పంచి పెట్టాడు.

ద్రౌపదికూడ ప్రతి సంవత్సరము ఒక కుమారుని కన్నది. ఆమెకు యుధిష్ఠిరుని వల్ల ప్రతివిందుడు, భీముని వల్ల శ్రుతసోముడు, అర్జునుని వల్ల శ్రుతకర్ముడు, నకులుని వల్ల శతానీకుడు, సహదేవుని వల్ల శ్రుతసేనుడు అనే కుమారులు కల్గారు. వారందరు ప్రఖ్యాతులైనారు. ధౌమ్యమహర్షి వారికి యజ్ఞోపవీత సంస్కారం చేశాడు. శస్త్ర విద్యలోను, వేదశాస్త్రములందును వారు మంచి ప్రావీణ్యం సంపాదించారు.

యుధిష్ఠిరుడు న్యాయసమ్మతంగా రాజ్యపరిపాలన సాగించాడు. తమ్ములు తమ బాహుబలంతో పలుదేశములను జయించి తమ రాజ్యమును విస్తరింపజేశారు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

రాజ్యమంతటను శాంతి సౌఖ్యములు సమృద్ధిగా నెలకొన్నవి.

28. ఖాండవ దహనము

ఒకరోజు అర్జునుడు శ్రీకృష్ణునితో కలిసి యుధిష్ఠిరుని అనుమతి తీసుకొని పెద్ద సేవకబృందంతో యమునా తీరానికి వెళ్లాడు. సేవకబృందము వివిధ క్రీడలతో మునిగివుండగా కృష్ణార్జునులు ఒకచోట కూర్చుని మాట్లాడుకోసాగారు. అప్పుడొక బ్రాహ్మణుడు అచ్చటికి వచ్చాడు. సాలవృక్షంలా వున్న అతడు బంగారు రంగుతోనున్నాడు. వనువు రంగు గడ్డంతోను తామరాకుల వంటి కళ్లతోను వున్నాడు. కృష్ణార్జునులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు.

అప్పుడా బ్రాహ్మణుడు, "అత్యంతంగా ఆహారం తినే వాడినైన నాకు చాలా ఆకలి వేస్తున్నది. తగినంత భోజనము ఇచ్చి నా ఆకలి బాధను పోగొట్టండి" అన్నాడు.

కృష్ణార్జునులు ఆతనికి మృష్టాన్న భోజనం పెడతామని వాగ్దానం చేశారు. ఆతడు "నేను అగ్నిదేవుడను. నాకు సామాన్య ఆహారం పనికిరాదు. నేను ఈ ఖాండవ వనమును భక్షించాలి. కానీ నేనెన్నిసార్లు యిందుకు ప్రయత్నించినా నిష్ఫలమయింది. ఎందుకంటే ఈ వనంలో వుంటున్న తక్షకుడనే నాగరాజును రక్షించడానికి యింద్రుడు వెంటనే మేఘములను పంపి వర్షం కురిపింపజేసి నా జ్వాలలు ఆర్పింపజేస్తాడు. మీరు అస్త్రప్రయోగంలో ఆరితేరినవారు గనుక నేను ఖాండవ వనమును దహించేటప్పుడు నామీద వర్షం పడకుండ ఆపండి. మరీ ఈ వనంలోని ఏ జంతు

CC-0. In Public Domain. Digitized by eGangotri

జాలాన్ని నానుండి తప్పించుకోకుండ చూడండి" అని ప్రార్థించాడు.

అప్పుడు అర్జునుడు అగ్నితో "నేను దివ్యాస్త్రాల నెన్నో సంపాదించాను. కాని వాటిని ప్రయోగించడానికి తగిన ధనుస్సు నా వద్దలేదు. నీవు నాకు తగిన ధనుస్సును ఇచ్చావంటే నీవు కోరినట్లే చేస్తాను" అన్నాడు.

అగ్ని వరుణదేవుని తలంచి యిలా ప్రార్థించాడు, "నీకు సోమరాజు నుండి లభించిన గాండీవమనే గొప్ప ధనుస్సును, అక్షయ తూణీరమును, కపిధ్వజముతో కూడిన దివ్యరథమును అర్జునునికి ప్రసాదించుము. గాండీవముతో అర్జునుడును, సుదర్శన చక్రముతో శ్రీకృష్ణుడును లోకకళ్యాణార్థము ఎన్నో సేవలు చేయగలరు" అన్నాడు.

అర్జునుడు కవచమును ధరించి గాండీవమునకు నారి సారించాడు. అగ్ని శ్రీకృష్ణునికి సుదర్శన చక్రమిస్తూ "నీవు తప్పకుండా ఈ ఆయుధముతో ఎంతో మంది దుష్టులను సంహరిస్తావు" అన్నాడు.

తర్వాత అగ్ని తన సంపూర్ణ తేజముతో పెద్దపెద్ద జ్వాలలతో ఖాండవ వనము నలుదిక్కుల వ్యాపించి భీకరంగా దహించసాగాడు. కృష్టార్జునులు వనమునకు ఇరువైపులా నిలబడి అందున్న జంతువులేవియు తప్పించుకోకుండ చూశారు. పెద్ద వృక్షములు మంటల్లో కాలి దగ్ధమై పెళపెళమని క్రిందపడు శబ్దములు, అగ్నిలో కాలి మరణించు వివిధ పక్షుల, జంతువుల అరుపులు మిన్ను ముట్టినయి. దేవేంద్రుడు అమిత కోపంతో వెంటనే ప్రళయ మేఘములను పంపి వర్షం కురిపించాడు.

అగ్నికి, నీటికి మధ్య జరిగిన ఈ ఐతిహాసిక యుద్ధ సమయంలో సర్పరాజైన తక్షకుడు అచ్చట లేడు. అతడు హస్తినాపురం పోయినాడు. ఆతని కుమారుడు అశ్వసేనుడు ఈ అగ్ని నుండి తప్పించుకోవడానికి విశ్వ ప్రయత్నములు చేశాడు. కానీ అర్జునుని శర పరంపర నుండి తప్పించుకోలేక పోయాడు. తుదకు అతన్ని కాపాడటానికి అతని తల్లి ఒక ఉపాయము నాలో చింఛింది. ఆతని తలను ముందు మ్రింగి తర్వాత తోకను మ్రింగుతున్న స్థితిలో ఆకాశములోని కెగసింది. ఆమె తప్పించుకోవడం చూచి అర్జునుడు ఒక వాడి బాణంతో ఆమె తలను ఖండించాడు. అంతలో సుడిగాలిని సృష్టించి ఇంద్రుడు అర్జునుని స్పృహ గోల్పోయేట్లు చేశాడు. అప్పుడు అశ్వసేనుడు తప్పించుకున్నాడు. తరవాత యింద్ర అర్జునుల మధ్య ఘోరయుద్ధం జరిగింది. దేవతలందరు యింద్రునికి అండగా నిలిచారు. కాని వారు కృష్టార్జునులను తాము జయింపలేమనీ, అగ్నిజ్వాలలను ఆర్పజాలమని త్వరలో గ్రహించారు. కృష్టార్జునుల సాహసాన్ని మెచ్చుకుంటూ వారందరు యింద్రునితో సహా యుద్ధం నుండి విరమించుకున్నారు. అగ్ని ఎడతెగక పదిహేనురోజులు ఖాండవ వనం దహించాడు. ఆ వనంలో నివసించు ఆర్గురు మాత్రం అగ్ని బారి నుండి తప్పించుకున్నారు. వారు అశ్వసేనుడు, మయుడు, సారంగకులు అనే నాలుగు పక్షులు.

శ్రీకృష్ణునిచే చంపబడే తరుణంలో మయుడు అర్జునుని వద్ద శరణుజొచ్చాడు. సారంగిక పక్షిగా పుట్టిన మండపాల మహర్షి సంతానమే ఆ సారంగక పక్షులు. అగ్ని వనం దహిస్తున్నప్పుడు మండపాలుని ప్రార్థనపై



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అగ్ని ఆ పక్షులను వదిలేశాడు.

తర్వాత అగ్ని సంతోషంగా ఖాండవ వనమును పూర్తిగా దహించి తన వివరీతమైన ఆకలిని తీర్చుకున్నాడు. "దేవతలు కూడ సాధించలేని ఘనకార్యం మీరు సాధించార"ని శ్రీకృష్ణార్జునులను మెచ్చుకున్నాడు అగ్ని దేవుడు. అప్పుడు దేవతలతో సహా యింద్రుడు క్రిందికి దిగివచ్చి అర్జునుని వరం కోరుకోమన్నాడు. అర్జునుడు దివ్యాస్త్రాలనన్నింటిని కోరుకున్నప్పుడు తగిన తరుణంలో వాటిని ప్రసాదిస్తానని చెప్పి ఇంద్రుడు వెళ్లిపోయాడు.

తర్వాత శ్రీకృష్ణార్జునులు మయునితో పాటు కొంత కాలం విహరించి యమునా తీరం చేరుకున్నారు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Balala Mahabharatam Vol. 1 (Telugu) Rs. 15. 00
ISBN 81-7120-318-3
ISBN 81-7120-319-1



Sri Vidyabharathi [illegible] Centre, Sringeri